Reg. No. 1118

విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 22-6-1944 No. 71

315999

యునైటెడ్ కెమికల్ డైమండ్ ఎర్ఓ.
ప్యాక్టరీ మధురరోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటీ పట్రములు
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును
M.S. కృష్ణమూర్తి శెట్టి ప్రచారకర్తలు M. ఆదినారాయణ శెట్టి
N. రంగరాజులు నాయుడు.

'అనాలోచిత అరెస్టులే అల్లరులకు కారణము'

ప్రభుత్వ ఆరోపణలకు గాంధిజీ జవాబు

న్యూఢిల్లీ, జూన్ 21 :

భారతప్రభుత్వంవారు "గాంధీగారితో ఉత్తరప్రత్యుత్తరాలు" అనే 725 పుటల గ్రంథాన్ని ఇవాళ ప్రచురించారు. అల్లరులకు కాంగ్రెసు బాధ్యులని అని టాటన్ హాం ప్రచురించిన పుస్తకానికి మహాత్ముడు ఇచ్చిన సమాధానం 78 పుటలు వుంది. 1942 ఆగస్టు 1944 ఏప్రిల్ మాసాలమధ్యన జరిగిన కథ అంతా దగ్గర దగ్గరగా అచ్చువేశారు. అరెస్టులు చెయ్యటం వల్లనే అల్లరులు జరిగాయని తెలుసుకోవటం సూజమని మహాత్ముడు ఖండితంగా చెప్పారు.

గాంధిజీ సమాధానం

మూడుముక్కల్లో

బ్రిటిషువాళ్లు ఈ దేశంనుంచి వెళ్లిపోవాలని సేనన్నా పెద్దవుద్యమాన్ని లేవనెత్తటానికి ఏమాత్రం సన్నాహాలు చెయ్యలేదనీ, సేనుగాని, మరి ఏ కాంగ్రెసు నాయకుడుగాని దౌర్జన్య వుద్యమాన్ని నూర్చి ఆలోచించలేదని చెప్పదలచుకున్నాను. ఏ కాంగ్రెసువాదిగాని దౌర్జన్యచర్యకు గడుగినట్లయితే బతికివుండిగా మళ్లీ వార్తమ్యవన్నా చూడలేనని, బ్రహ్మాండమైన వుద్యమాన్ని నే నెన్నడూ ప్రారంభించలేదనీ, అందుకుగల బాధ్యత అంతా నాపైనే వేసుకుంటాననీ వాళ్లకు నచ్చజెప్పానని ఎరుకపరుస్తున్నాను. రాయబారాలు విఫలమైన పక్షంలోనే వుద్యమాన్ని ఆరంభించ దలచానన, అందుకు రెండు మూడు వారాలు వ్యవధివుంటుందను కున్నాననీ, ఇచ్చుకున్నాను. ఏతావతా తేలిన నిస్సందేహంగా ఆగస్టు 9 వ తేదిన జరిగిన అరెస్టులవల్లనే అల్లరులు జరిగాయి. రాయబారాలు జయప్రదం గావటానికి, తప్పితే అల్లరులు చెలరేగకుండా చెయ్యటానికి నాయావచ్చుకొద్దీ వినియోగించవాణ్ణి అరెస్టుల చెయ్యటానికి పూర్వం అ. భా. కాంగ్రెసు సంఘసభలలో కాంగ్రెసు నాయకులూ, నేనూ గానించిన వుపన్యాసాలను ప్రభుత్వం వారు జాగ్రత్తగా పరిశీలించియుండాల్సింది.

ఉద్యమం అహింసాధారణపైన ఆధారపడివుండాలని కాంగ్రెసు నాయకులు వాంఛించారు. ఆయనబలంగల ప్రభుత్వాన్ని ప్రస్తుత పరిస్థితులలో దౌర్జన్య పూర్వక ఉద్యమంద్వారా ఎదుర్కొనజాలమనివారిని ఎదుర్కొన్నా జయప్రదం కాజాలదనీ కాంగ్రెసువారికి తెలుసు. అందుచేత కాంగ్రెస్ వారు గాని, తదితరులుగాని దౌర్జన్య చర్యలు జరిపివున్నట్లయితే అట్టి దౌర్జన్య చర్యలు నాయకుల

అభిమతానికి వ్యతిరేకంగా జరిగినవే నన్న మాట. ప్రభుత్వంవారికి ఈ విషయమై భిన్నాభిప్రాయ మేదైనా వున్నట్లయితే, నిష్పక్షపాత విచారణసంఘంచేత నిస్సందేహంగా నిర్ధారణచేయించడం అవసరం. దౌర్జన్యచర్యలకు కారణం ఎందుకో స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు, బాధ్యతను ఇతరులపై వేయడానికి ఎందుకు ప్రయత్నించాలి? యావద్భారత దేశంలో ప్రభుత్వం విజృంభించి అరెస్టులను చేసినందువల్ల కాంగ్రెస్ పట్ల సానుభూతిగల ప్రజలు ఆత్మనిగ్రహశక్తిని కోల్పోయారు

ఆత్మనిగ్రహ శక్తిని ప్రజలు కోల్పోయినారంటే ప్రజల సహనభావానికైతే హద్దువున్నదని బోధపడుతున్నది.

ప్రభుత్వచర్య దుస్సహంగా పరిణమించగా జరిగినచర్యలకు ప్రభుత్వమే బాధ్యులు. అందుచేత ప్రభుత్వము స్వయంకృత చర్యల ఫలితాలకు బాధ్యతవహించడానికి ఎందుకు వెనుదీయాలి? ప్రభుత్వంవారివాక్కే శాసనంగా పరిణమిస్తున్నప్పుడు ప్రభుత్వం తమచర్యను సమర్థించవలసిన అగత్యం ఎక్కడ ఉన్నదా అని నేను ఆశ్చర్యపడుకున్నాను. (సశేషము)

'సేవాగ్రాముకు నా హృదయం అంకితమైంది'

గాంధిజీ అభిలాష

పూనా, జూను 20:— 'వైద్యులు నన్ను ఒక తావునుంచి మరొక తావుకు మార్చమన్నారు. కాని నా హృదయం సేవాగ్రాముకే అంకితమై పోయింది." అంటూ గాంధిమహాత్ముడు తన అనారోగ్యతో సాధ్యమైనంత త్వరలో తన నివాసానికి చేరుకోటానికై అభిలాషను ప్రకటించినట్లు తెలుస్తుంది

తీవ్రమైన ఎండవేడిమి కారణంగా సేవాగ్రాము నివాసానికి వైద్యులు సమ్మతించలేదు జూలై నెలలో వర్షాలు కురియటంవల్ల సేవాగ్రాం ప్రాంతం చల్లబడినపక్షంలో గాంధిగా రక్కడికి మకాము మార్చుకోటానికి డాక్టరులు సమ్మతి చదవచ్చు.

కస్తూరిబా స్మారక సంఘం

కస్తూరిబా స్మారక నిధి ధర్మకర్తల యొక్క సమావేశం జూలై 1 వ తేదీన గాంధిమహాత్ముని అధ్యక్షతక్రింద పునాలోనే జరపటానికి నిశ్చయించబడింది.

ఛార్లోర్గ్ పట్టణ పతనం ఆసన్నమైనదా?

అమెరికన్ సేనలు రెండుమైళ్లదూరంలోకి చేరినవి

బాహ్యరక్షణ శ్రేణులపై మిత్రసేనల వేమ్పుట ముట్టడులు

న్యూయార్క్, జూన్ 21 : అమెరికన్ సేనలు ఛార్లోర్గ్ పట్టణానికి రెండుమైళ్లదూరంలో మాత్రమే వున్నవనీ, పట్టణం ఏక్షణంలోనైనా పతనం కాగల సూచనలు కనిపిస్తున్నవనీ లండన్‌నుంచి వెలువడిన అమెరికన్ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

గంట గంటకు అధిక ప్రమాదం :

ఛార్లోర్గ్ పట్టణానికి ప్రమాదం గంట గంటకు హెచ్చుతున్నదనీ, గబ గబ జర్మనులు వెనుకకు తగ్గుతున్నారనీ రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ప్రకటన. నగరంలోపలా, నగరం వెలుపలా తీవ్ర ప్రతిఘటనను సాగించాలన్నదే జర్మన్ సేనల ఉపసంహారంలోని అంతరార్థమై వుంటుంది.

బాహ్యరక్షణల్లపై ముట్టడి

ఛార్లోర్గ్ పట్టణ బాహ్యరక్షణ వలయంపై ప్రస్తుతం మిత్రసేనలు ముట్టడి సాగిస్తున్నవని ఒక ప్రకటన తెలియజేస్తున్నది. రేవుకు వెలుపలగా కొండమీద వున్న ఒక దుర్గంకోసం అమెరికన్ సేనలు తీవ్రయుద్ధాన్ని సాగిస్తున్నవి. ఇప్పటికి చాలా రోజులనుంచీ జర్మనులు ఈ పట్టణాన్ని ధ్వంసంచేసివేస్తున్నారని ఫ్రెంచివారు తెలియజేస్తున్నారు.

శత్రురక్షణల్లపై అగ్నివర్షం

భూమ్యాకాశ సముద్రమార్గాలద్వారా ఛార్లోర్గ్ పట్టణంలోని శత్రురక్షణస్థానాలపై మిత్రబలాలు అగ్నివర్షాన్ని కురిపిస్తున్నవి. నాల్గు ఇంజన్ల మిత్రబాంబర్ విమానాలు ఈ దాడిలో పాల్గొంటున్నవి.

ఛార్లోర్గ్‌పై ముట్టడిలో కొత్త అమెరికన్ టాంకుదళాలు, సేనలు పాల్గొంటున్నవి. ఇక కొన్నిగంటల వ్యవధిలోనే ఛార్లోర్గ్ అగ్రంవద్ద కొత్తసేనలు దిగబోతున్నవట.

జర్మన్ సేనలకు నాజీ ఉత్తర్వు

ఛార్లోర్గ్ పట్టణాన్ని ప్రతి జర్మనుసైనికుడు తన బొందిలో ప్రాణం వున్నంతవరకూ రక్షించి తీరాలని నాజీహైకమాండ్ ఉత్తర్వుచేసిందని రీన్స్‌రేడియో ప్రకటన తెలియజేస్తున్నది. సాధ్యమైనంతవరకు ఈ రేవును మిత్రసేనల హస్తగతంకాకుండా చూడాలని మార్షల్ రుండ్‌స్టెడ్ కోరిక. జర్మనులు ఇక్కడ దీర్ఘయుద్ధానికి సన్నాహ పడుతున్నారు.

రక్షణ విచ్ఛేదము?

ఛార్లోర్గ్ పరిసర రక్షణ వలయంలోకి అమెరికను సేనలు చొచ్చుకు వచ్చినవనీ, జర్మనుసేనలకూ మిత్ర అగ్రదళాలకూ మధ్య తీవ్ర యుద్ధం జరుగుతున్నదనీ జర్మను న్యూస్ ఏజెన్సీ ప్రధాన మిలిటరీ ప్రతినిధి తెలియజేస్తున్నాడు.

నాజీ హైకమాండ్ ఉత్తర్వుల ననుసరించి జర్మనుసేనలు ఛార్లోర్గ్‌కు దక్షిణ దిశకు తిరోగమించినవని జర్మను న్యూస్ ఏజెన్సీ ప్రకటన తెలుపుతున్నది.

ఛార్లోర్గ్ ద్వీపకల్పంలోకి ఫిరంగులను కొన్నిటిని జర్మనులు ద్వీపకల్పంలోవున్న మిత్రసైనికులపైకి తిప్పి కాల్పులు జరిపారు. ఛార్లోర్గ్‌కు దక్షిణంగా వున్న రోడ్లపై మిత్రసంచారాలు వస్తున్నచోట్ల జర్మను ఫిరంగుల కాల్పులు జరిగినవి.

అమెరికను సేనలు బుధవారం ఉదయం ఛార్లోర్గ్ పట్టణంపైకి తూర్పు, పశ్చిమ, దక్షిణదిశలనుంచి ముట్టడులు సాగిస్తున్నవని సుప్రీమ్ కార్యాలయంలోని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. ఛార్లోర్గ్ రేవుకు నైరుతి దిశగా నాల్గుమైళ్ల దూరంలో వున్న వాస్టివిల్లీ అనే పట్టణం అమెరికను సేనల వశమైనది. ఆగ్నేయ దిశగా 10 మైళ్ల దూరంలోవున్న గెన్నివిల్లీ అనే పట్టణం 8 మైళ్లలో వున్న లీ బార్గ్ పట్టణం కూడా మిత్రసేనలకు వశపడినవి. వాస్టివిల్లీ పశ్చిమకోస్తాలో వున్నది. జర్మనులు డీల్లాహోగ్ అగ్రంలోకి పారిపోవడానికి వీల్లేని పరిస్థితి ఏర్పడింది.

వలోనే పట్టణం అమెరికను సేనలకు వశపడింది దీని ఆక్రమణవల్ల ద్వీపకల్ప తూర్పుకోస్తాకు పోయేరోడ్లు నరికివేయబడినవన్నమాట. వలోనే పట్టణాన్ని దాటి మిత్రసేనలు 20 తేదీమధ్యాహ్నానికి 1 మైలు దూరం పురోగమించినవి.

టిల్లీ సర్ సూయెల్లీ పట్టణాన్ని పట్టుకున్న బ్రిటిషుసేనలు నైరుతి దిశగా 2 మైళ్ళు పురోగమించి హాటాట్ వరకు చేరినవి. శత్రువుల టాంకుదళ యెదురుదాడులను నిరోధిస్తు యీ బ్రిటిషుసేనలు నిల్వగలుగుతున్నవి. హాటాట్ వద్ద నిన్న తీవ్ర యుద్ధం జరిగింది. వీటికి తూర్పుపార్శ్వన కేనువరకు, ఓర్నీనదికి తూర్పువరకు పరిస్థితులలో మార్పేమీలేదు

ఇప్పటికి చాలాసార్లు చేతులుమారిన మాంటిబోర్గ్ పట్టణం తిరిగి మిత్రసేనల వశమైంది.

మాంటీబోర్గ్‌ను పట్టుకున్న మిత్రసేనలు రెండుమైళ్లు పురోగమించినవి.

బ్రిక్వెబెక్‌ను పట్టుకున్న అమెరికను సేనలు ఇప్పటికే ఐదుమైళ్ల వరకు పురోగమించినవి. బ్రిక్వెబెక్‌కూ, ఛార్లోర్గ్ పట్టణానికి మధ్య 10 మైళ్లే.

శ్రీ శ్రీ సర్ పి.సి. రేగారు

లండను, జూను 20:— సర్ ప్రఫుల్ల చంద్ర రాయిగారి మరణం లండనులోని భారతీయులకు చాల విచారంకలిగించెను. టైమ్సు పత్రిక వారిని ప్రశంసించుచు యిట్లు వ్రాసెను: "వారు బెంగాలు రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని ప్రధానంగా నెంచి బెంగాలు కెమికలు అండు ఫార్మస్యూటికలు పరిశ్రమను స్థాపించిరి. దానివలనశాస్త్రీయ వ్యాపారాభివృద్ధికి కూడ బాగాతోడ్పడగలదని రుజువుచేసిరి. బ్రిటిషు పరిపాలన యెడల వారికి గల ద్వేషంవలన బెంగాలు యొక్క ఆర్థిక కష్టనష్టాలన్నీ గూడ రాజకీయ దాస్యమువల్ల వచ్చినవే అనేవారు, కాని యీతర రాష్ట్రీయులను బెంగాలు వచ్చి వ్యాపారం వృద్ధిపొంద నిచ్చినందుకు బెంగాలీ పరిశ్రమికులను నిందించేవారు. ఖద్దరు సందేశం వ్యాపింప జేయుటకు ఇండియా అంతా సంచారం చేసిరి "

చాంగ్షాలో శత్రుసేన

పట్టణం పూర్తిగా జపానువారి వశమైంది

చుంకింగ్, జూను 21:— చాంగ్షాలో శత్రుసేనలు ప్రవేశించిన వని చైనా అధికారప్రకటన చెబుతోంది. ఆదివారం సాయంత్రముతో చాంగ్షా పూర్తిగా తమ వశమైపోయిందని జపాను అధికార ప్రకటన తెలుపుతోంది.

ఎల్బాదీవి ఆక్రమణ

లండను, జూన్ 20 : ఎల్బాదీవి ఆక్రమణ పూర్తి అయినట్లు ఒక ప్రకటన ధ్రువపరుస్తున్నది. 1800 ఖైదీలు పట్టుపడిరి. వారిలో ఎక్కువభాగం జర్మనులు.

నేటి మిత్రయుద్ధ కార్యాలయ ప్రకటన యిలా తెలుపుతోంది:—

అనుకూలవర్షాలవల్ల ఇటలీలో మిత్రసేనల గమనానికి ఆటంకం కలిగెను. ప్రతికూల వాతావరణము, శత్రువు విధ్వంసక చర్యలు లెక్కచేయకుండా మన సేనలు ఆడ్రియాటిక్ ప్రాంతాన ట్రోంటోనదినిదాటి లెసినోనదిని చేరియున్నయి.

పెరుగియాను చుట్టుముట్టిన అష్టమసేన యిపుడు ఆ పట్టణంలో ప్రవేశించెన. అక్కడక్కడ కొద్ది శత్రు ప్రతిఘటన ఉన్నప్పటికి మన సేనలు ఆ పట్టణం ఉభయపార్శ్వములలో కొంత ముందజవేసినయి. అక్కడికి పశ్చిమంగా మరికొన్ని మిత్రదళాలు ముందు కుసాగి ట్రాసిమెనో, డిచ్యూనీ తటాకముల దక్షిణతీరము చేరియున్నయి. అష్టమసేన గ్రాస్సెనో నుండి మాండెఆమియాటికి ఉత్తరముగా పురోగమించినది. (రాయిటరు)

విబోర్గును రష్యనులు ఆక్రమించారు

లండను, జూను 20 : ఫిన్‌లాండు రేవుపట్టణమైన విబోర్గు తమ వశమైందని మార్షలు స్టాలిన్ ప్రకటన తెలుపుతోంది.

ఫిన్నులు విబోర్గును వదలివేస్తున్నారని అంతకుపూర్వం స్టాకహోమునుండి వచ్చిన వార్త తెలిపెను.

సోవియటువారు ఫిన్నుల శ్రేణివరకభాగాలలోని సప్లయి మార్గాలను ఛేదించియు, వారి మందు కోటలను ధ్వంసంచేసియు కల్లోలపరచిరి.

'భారతదేశంలో బ్రిటిష్ దుష్పరిపాలన'

లేబర్ పార్టీకి ఇంజనీరింగు యూనియను హెచ్చరిక

ఎడింబరో, జూన్ 19:— 'వేనకు వేలు భారత ప్రజలు కౌమములో మరణించుట భారతదేశములో బ్రిటిషువారి దుష్పరిపాలనమునకను, ఇండియా ప్రభుత్వ స్వరూపస్వభావములకను నిదర్శనముగా నున్నది.' అని ప్రకటించు తీర్మానమును ఇంజనీరింగు యూనియను కార్యవర్గము వారు నేడామోదించిరి.

లేబరుయూనియను కాంగ్రెసువారి విధానమునకు లేబరుపార్టీవా రందరును తోడ్పడవలెనని తీర్మానము కోరెను. భారత రాజకీయఖైదీల నందరిని విడుదలచేయవలెననియు, జాతీయప్రభుత్వ పేర్పాటు పలెననియు, భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసంగవలెననియు లేబరు యూనియను కాంగ్రెసువారు కోరుచున్నారు

చుంకింగ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు

భారతదేశానికి వెళ్ల ఉద్దేశంలేదు

చుంకింగు, జూను 20 : అమెరికా ఉపాధ్యక్షులు హెన్రీ వాలస్ గారు నేడు ఇచ్చటికి వచ్చిచేరిరి. చాంగ్ కై షేక్ గారువారి సతి వాలస్ గారికి స్వాగతి మొసగిరి. చైనాలోని అమెరికా సైనికకేంద్రాలను తనిఖీచేసి చైనాలోనిసహకారవ్యవసాయిక సంస్థలను చూచి వాలస్ గారు అమెరికాకు వెళ్లెదరనియు భారతదేశమునకు వెళ్ల ఉద్దేశం వారికిలేదనియు తెలియుచున్నది.

మహాత్ముని ఆరోగ్యం

యథాస్థితికి వచ్చిందని కార్యదర్శి ప్రకటన

పూనా, జూను 20 : నేడు చాలమంది గాంధిమహాత్ముని దర్శనము గావించిరి. శ్రీమతి సరోజినీనాయుడు ఉదయము వారిని చూచెను. బొంబాయినుండి వచ్చిన శ్రీమతి విజయలక్ష్మీపండిట్, శ్రీ జి. పి. హత్తేసింగుగారలును, సర్. గోవిందరావు మడ్ గోంకర్ గారును సాయంత్రము వారిని చూచిరి. 2-వ పేజీలో

మెరియను ద్వీపములవద్ద గొప్ప నావికా యుద్ధం

లండను, జూను 21: ఆగ్నేయ పసిఫికులోని మెరియన్ ద్వీపములవద్ద గొప్ప నౌకాయుద్ధం జరుగుచున్నదనియు పసిఫికుప్రాంతపు యుద్ధస్థితి ఈసంగ్రామ ఫలితంపై చాలవరకు ఆధారపడి యుండునని యు ఒకజపాను అధికారి నేటిదినం పత్రికాప్రతినిధులతో చెప్పెను.

బెంగాలు మంత్రివర్గపక్షంలో చీలికలు

11 మంది శాసనసభ్యులు రాజీనామా ఇచ్చారు

కలకత్తా, జూన్ 20 : నేటి దినం బెంగాలు అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు ముగియగనే మంత్రివర్గపక్షమునకుచేరిన 9 మంది మహమ్మదీయులు, ఇరువురు షెడ్యూలు తరగతుల సభ్యులు మొత్తం 11 మంది తమస్థానములనుండి లేచివచ్చి ఆపోజిషను వర్గములకు ప్రత్యేకింపబడిన స్థానములందు కూర్చొనిరి.

మంత్రులలో నొకరగు బి. పి. పెయిను గారి ప్రవర్తనవల్ల తాము ఇక మంత్రివర్గమునకు తోడ్పడ వీలులేదనియు, ఈకారణంవల్ల కొయిలిషనుపార్టీ సభ్యత్వములకు రాజీనామాలిచ్చి ఆపోజిషను వర్గములందు చేరుచున్నట్లు తెలుపుచు వీరు ప్రధానమంత్రి సర్ నజిముద్దీనుగారికొక లేఖ పంపిరి. తమ చర్యను సమర్థించుకొనుచు వీరు త్వరలోనే ఒక ప్రకటన గావింపనున్నారు.

ఆపోజిషనువర్గపు నిర్గమనం

నేటిదినం అసెంబ్లీ అధ్యక్షుడు బెంగాలు సెకండరీ ఎడ్యుకేషను బిల్లుపసంబంధించిన క్లోజరు తీర్మానము గూర్చి తమ నిర్ణయమును ప్రకటించిరి. ఈ బిల్లుపై చర్చను ముగించి సమ్మతులు పుచ్చుకొనవలయునను ఉపపాదన మే 26 వ తేది సమావేశంలో ఆమోదింపబడినట్లుగ పరిగణింపవలెననియు, అందుచే మరల ఈ విషయమై చర్చ ప్రారంభింప వీలులేదనియు అధ్యక్షుడు తన నిర్ణయంలో తెలిపెను.

అందుపై ఆపోజిషనువర్గపు నాయకుడు ఫజులుహక్కుగారు మాట్లాడుచు అధ్యక్షుని నిర్ణయమును ఆపోజిషను వర్గమువారు అంగీకరించుచున్నారనియు కాని సెకండరీ ఎడ్యుకేషను బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో అసెంబ్లీలోని మూడు ప్రధానపక్షముల నాయకులకు తమ అభిప్రాయములను తెలుపుటకు అవకాశం ఇవ్వబడలేదనియు ఈ కారణంవల్ల బిల్లుపై వోటుచేయుటకు తమకు ఇష్టములేదనియు ఆపోజిషను వర్గంవారు వోటిడు సమయంలో సభయందుండక వెడలిపోయెదరనియు చెప్పిరి. 2-వ పేజీలో

పిలిప్పైనుల తూర్పున జపాను నౌకాదళం

పెద్దయెత్తు నౌకాయుద్ధానికి ఆయత్తమైయున్నది

వాషింగ్టన్, జూన్ 21: అడ్మిరలు చెస్టరు నిమిట్జుగారు యీలా ప్రకటించినట్లు కొలంబియా బ్రాడ్కాస్టింగు సంస్థ పెరల్ హార్బరునుంచి తెలిపెను.

జపాను నౌకాదళం ఫిలిప్పైనుల తూర్పున పెద్ద ఎత్తు నౌకాయుద్ధానికి ఆయత్తమై కాచుకొనియున్నది. ఇటో అటో ఫలితం తేల్చగల పెద్దయుద్ధం జరుగవచ్చు. పెసిఫిక్కులో మన నావలకు ఎదిరించి పోరాడేందుకు బహుశా జపాను నౌకాదళమంతా మిడ్వేయుద్ధానంతరం ప్రథమ పర్యాయం యీ రీతిగా సన్నద్ధమైయున్నది. మననౌకలకూ శత్రునౌకలకూ యీ పాటికేయుద్ధం ప్రారంభమై శత్రునావలకు కొంతనష్టం ఏర్పడియుండవచ్చునని కూడా అడ్మిరలు నిమిట్జు ప్రకటన తెలుపుతోంది.

అమెరికా అయిదవ నౌకాదళము యీ యుద్ధానికిగాను సర్వసిద్ధంగా నున్నది. గత కొన్నిరోజులలో యీ అయిదవ నౌకాదళము 600 జపానువిమానాలను ధ్వంసమొనర్చెను.

బియాక్‌లో ఆక్రమణలు

అమెరికను సేనలు దక్షిణ న్యూగినీలో బియాక్ దీవియందలి బొరోక్ సారిడో విమానాశ్రయాలను ఆక్రమించా యని యొక్కడే తెలుపబడెను.

సైపాన్ దీవిలో దిగిన అమెరికాసేనలు తమ స్థావరములను బలపరచు కొంటున్నయి.

అమెరికా జలాంతర్గామి అంతర్ధానం

వాషింగ్టన్, జూన్ 21 : "గ్రేబాక్" అనే అమెరికా జలాంతర్గాము పెసిఫిక్కులో రూపుపులేకుండా పోయిందని నౌకాశాఖ యీ రాత్రి ప్రకటించెను.

రాయిటరు.

యూనివర్సల్ పెయింట్లు
అరుగుదేబులు మాత్రమే కానంటి.
అమర్ అండ్ కంపెనీ,
శంకు మార్కెటువీధి, మదుర
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: యూనివర్సల్ పెయింటు మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven fast and shining colours. Sold every where. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO., Bombay No. 4

చికరి
కొరకు మాకువ్రాసి వివరములు తెలిసికొనుడు
అశోక బ్రదర్సు,
రెసిడెన్సీరోడ్, హైదరాబాద్ (దక్కన్).

ప్రకటన

స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్టు మద్రాసు.

(కుమ్మరశాఖ)

మద్రాసు, పార్కుటౌన్, స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్టులో 1944 జూలై 3 వ తేదినుండి ప్రారంభింపబడు కుమ్మరి పని బోధనయందు దిగువ తెలిపిన కోర్సులలో ప్రవేశించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) సూపర్ వైజర్ల కోర్సు
(2) ఆర్టిసన్సు కోర్సు.

సూపర్ వైజర్ల కోర్సు: ట్రేయినింగు 2 సం॥లు యివ్వబడును. ఒక్కొక్కదేదు 11 నెలల పరిమితి. ట్రేయినింగు జయప్రదముగా పూర్తిచేసిన తరువాత అభ్యర్థులకు కుమ్మరవిద్యలో ఒక డిప్లమ యివ్వబడును. ఎనిమిదిమంది అభ్యర్థులు చేర్చుకొనబడుదురు సంవత్సరములో 11 మాసములు మాసము 1 కి రు 30/-ల వంతున స్టయిఫెండు యివ్వబడును. ఎస్. ఎస్. ఎల్. సి. యోగ్యతలు కలవారు చేర్చుకొనబడుదురు.

ఆర్టిసన్సు కోర్సు: ట్రేయినింగు ఒక సంవత్సరము (11 నెలలు) యివ్వబడును. చక్రము పనిలో కనీసము 5 సం॥లు అనుభవము గల కుమ్మరకులము అభ్యర్థులు చేర్చుకొనబడుదురు. ట్రేయినింగు పూర్తిచేసిన వారికి ఒకసర్టిఫికెటు యివ్వబడును. ఎనిమిది మంది అభ్యర్థులు చేర్చుకొనబడుదురు 11 నెలలకు నెల 1-కి రు 20/-ల వంతున ఒక్కొకరికి స్టయిఫెండు యివ్వబడును.

పేరు, యోగ్యత, వయస్సు, కులము, తండ్రి లేక గార్డియను పేరు మొదలయిన వివరములతో 1944 జూన్ 26 వ తేదీకి మించకుండా మద్రాసు, చేపాకు, డిపార్టుమెంట్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్సు సెరమిక్ ఎక్సపర్టుకు చేరులాగున దరఖాస్తులు పంపుకొనవలెను.

నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ శు॥ ద్వితీయ
1944 సం॥ జూన్ 22 గురువారం
శు॥ ద్వి రా 11-27 పున రా 2-12 వర్జ్యం
ప 1-54 మొ 3-19 కు.
శు॥ తృతీయ జూన్ 23 శుక్రవారం
శు॥ తృ రా 12 28 పూర్వ తె 3-59 వర్జ్యం
ప 10-46 మొ 12-29 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ శు॥ ద్వితీయ
గురువారము

నూలుధరల కంట్రోలు

బట్టల విక్రయమున, నిబంధనలనుల్లంఘించి, 'దొంగమార్కెటు' లో హెచ్చు లాభముల దీయవర్తకులపై ప్రభుత్వమువారిటీవల కఠినచర్యలకు గడంగుచుండుట ముదావహము. అధిక లాభముల దురాశ, కేవలము చిన్నవర్తకులయందును పెద్దటోకు వర్తకులయందును మాత్రమే గాక మిల్లులయజమానులయందు గూడ ఎటుల చెలరేగియున్నదో, అధికారులకు దెలియనిది గాదు. ప్రభుత్వమువారికీల కొన్ని మిల్లులను స్వాధీనపరచుకొనవలసి వచ్చుటగూడ, అక్రమ వ్యాపారముల నరికట్టుటకే యను విషయము రహస్యము గాదు.

బట్టలయందువలెనే—బహుశ అంతకంటె ఎక్కువగ గూడ—నూలు విక్రయములయందు దొంగ వ్యాపారము విపరీతముగ పెరిగిపోవుచున్నదని, చేనేత పారిశ్రామికులు మొరపెట్టుచున్నారు. తెలుగు జిల్లాలయందు, ఎక్కడ చూచినను, కంట్రోలుధరలకు నూలు లభించుటలేదను ఆక్రందనములే వినవచ్చుచున్నవి. కొన్నిరకముల నూలు కొన్ని ప్రాంతములలో అసలే లభించుటలేదు. మరికొన్ని రకముల నూలు, కంట్రోలు రేటులకంటె కట్టకు మూడునాల్గు రూపాయ లధికముగ చెల్లించినను గాని వర్తకులు విక్రయించుటలేదు. వర్తకుడు కోరిన ధరను చెల్లింపనియెడల, పారిశ్రామికునికి సరకు లభింపదు. నూలు లేక పనిమానినచో, పారిశ్రామికునికు టుంబము గడుపవలసినదే. అందుచేత వారు, విధిలేక హెచ్చు వెలల నొసగవలసి వచ్చుచున్నది. చేనేతపారిశ్రామిక సంఘములీ కష్టముల అధికారులకు వివరముగ విన్నవించుకొనియుండిరి. అయినను, అక్కడక్కడ కొందరు నూలువర్తకులైసెన్సుల రద్దుచేయుట తప్ప, పారిశ్రామికులకు కంట్రోలు ధరలకు నూలు సందజేయుటకు అధికారు లింతవరకు సరియగు చర్యను గైకొనియుండకపోవుట శోచనీయము.

అధికారు లేమాత్రము శ్రద్ధ వహించినను, చేనేత పారిశ్రామికులీవిధముగ కష్టపడవలసిన అవసరము లేదు. ఈ రాష్ట్రము నందలి నూలు మిల్లులలో నెల 1 కి 50 వేల బేళ్ల నూలు తయారగుచున్నది. రాష్ట్రమందున్న 3,50 వేల మగ్గములకును 25 వేల బేళ్లకంటె ఎక్కువ అక్కరలేదు. రాష్ట్రమునం దుత్పత్తి యగు సరకులో మిగిలిన 25 వేల బేళ్లను మిల్లులు ఎగుమతి చేసుకొనవచ్చును. కనుక, రాష్ట్రమున తగినంతసరకు లేకపోవుటచే, నేనూలు కరవు యేర్పడిన దని చెప్పుటకు వీలులేదు. అందుచే, నూలుమిల్లుల యజమానులో లేక వర్తకులో సరకును బిగబట్టు చుండుటయే ఈ నూలు కరవునకు కారణ మని వేరుగ చెప్ప నక్కరలేదు.

'దొంగమార్కెటు' లచిక్కులు తప్పించుకొనుటకుగాను, చేనేత పారిశ్రామిక సహకార సంఘముల ద్వారా నూలుసరఫరా చేయించవలసిన దని, పారిశ్రామికులు గోరుచున్నారు. ప్రభుత్వము వారి సూచనను అంగీకరించి వెంటనే ఏల అమలు జరుపరాదో దెలియకున్నది. నూలు నుపయోగించువారు ముఖ్యముగ చేనేత పారిశ్రామికులు. ఇంచుమించు ప్రతిజిల్లాయందును ఇట్టిపారిశ్రామికుల ప్రాథమిక సహకారసంఘములున్నవి. పారిశ్రామికు లందరును ఈ సంఘములయందు సభ్యులుగ లేరను విషయము నిజమే. కాని తమ సభ్యులకేగాక, ఇతర చేనేత పనివారికి గూడ సరకు సప్లయి చేయుట కీ సంఘములకు అధికార మొసగవచ్చును. ఒక్కొక జిల్లాయందలి మగ్గములకు ఎంతనూలు కావలయునో లెక్కించి, సహకారసంఘముల డిప్యూటీరిజిస్ట్రారు ద్వారాగాని, జిల్లా సహకార సంఘములద్వారా గాని, సప్లయి చేయుటకు ఏర్పాటు లొనర్చుచో నీ చిక్కులు చాలవరకు తొలగిపోవును. ఇందువలన చిరకాలముగ వ్యాపార మొనర్చుచున్న మధ్యవర్తకుల వృత్తి పోవునను విషయము నిజమే. కాని దొంగవ్యాపారము నరికట్టుట కితర మార్గములేనపుడు, ప్రజాశ్రేయస్సు కొరకు కఠిన పద్ధతుల ననుసరింపకతప్పదు. బట్టల వ్యాపారపు సందర్భమునందు కంటె గూడ నూలు వర్తకుల సందర్భమున దొంగవ్యాపారమును నిరాలస్యముగ నణచివేయు టవసరము. బట్టలవల్ల హెచ్చు ధరచే ప్రజాబాహుళ్యము మాత్రమే కష్టపడుచున్నది. నూలు దొంగమార్కెటుల వలన ప్రజలకు బట్ట లభింపకపోవుటయే గాక, లక్షలకొలది చేనేతపారిశ్రామికులకు వృత్తులు పోయి అల్లాడవలసివచ్చుచున్నది.

రాజప్రతినిధి కుమారుడు

బర్మాయుద్ధంలో తీవ్ర గాయములు

న్యూఢిల్లీ, జూను 19: ఆసాములో కొద్ది రోజులుండి రాజప్రతినిధి ఢిల్లీ తిరిగివచ్చెను. మోగాంగులో చిండిట్లతో కలిసిపోరాడునప్పుడు తీవ్రముగా గాయపడిన తనకుమారుని చూచుటకు రాజప్రతినిధి ఆసాము వెళ్లెను. రాజప్రతినిధికుమారుడు సురక్షితముగా భారతదేశమునకు తీసికొనిరాబడెను. యుద్ధములో ఎడమచేయి పోయినప్పటికీ, ఆతని ఆరోగ్యము సంతృప్తికరముగా అభివృద్ధి యగుచున్నది. అని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె)

వేవెలు బర్మావెళ్లి వచ్చెను

రాజప్రతినిధి కుమారుడు కాప్టెను ఆర్చిబాల్డు జాన్ వేవెల్ చిండిట్సుసైన్యంలో ఒక దళాధికారిగా వుండి, గాయపడి విమానంలో కొనిరాబడెను. చిండిట్సు సైన్యానికి సంబంధించిన బ్రిగేడ్లు మైదేశంలో చేరటానికి పూర్వం కాప్టెను వేవెలు జపానువాళ్లను చంపే రెజిమెంటు దేంట్లోనైనా సరే చేరుతానని అంటుండేవాడు చివరవరకూ చిండిట్సుసైన్యంలోనే పనిచేశాడు. ఇదివర కొకమాటు 1938 లో పాలస్తీనులో కూడా ఇతను దెబ్బతిన్నాడు.

నైజాం కార్యనిర్వాహకవర్గంలో మార్పు

హైదరాబాదు, జూన్ 19:— నైజాం కార్యనిర్వాహకవర్గ సభ్యులు సర్ అక్బరు జంగ్ బహదూరుగారు వచ్చే ఆగస్టు మాసంలో ఉద్యోగం నుంచి విరమించవచ్చును. వారి స్థానానికి నవాబ్ జైన్ యార్ జంగ బహదూరుగారు నియమింపబడెదరు. యు ప్రె.

పసిఫిక్ రంగంలో ఇక 'నిర్నిరోధ ప్రవేశం'నాస్తి

అమెరికా ఉపాధ్యక్షుని స్పష్టీకరణ

న్యూయార్కు, జూను 18:

పసిఫిక్‌లో ఇక 'నిర్నిరోధ ప్రవేశ విధానం' అమెరికాకు ప్రమాదకరమని ఉపాధ్యక్షుడు వాలెస్ 'పసిఫిక్‌లో మన కర్తవ్యం' అనే ఒక కరపత్రంలో ప్రకటించాడు. "ఆ విధానం అప్రస్తుతం, సంకుచితం గనక ఆసియా ప్రజలకేగాక మనకు సహాయభూతమగు రీతిని పసిఫిక్ రాజ్యాల ప్రజలజీవన ప్రమాణాన్ని అధికంచేయడానికి కృషిజేయవలెను. యుద్ధానంతరం ఆసియాకు కావలసిందంతాను పెద్ద పరిశ్రమల స్థాపన కవసరమగుయంత్రసామగ్రి, సాంకేతిక విజ్ఞానసాయం అమెరికా కవసరమైనది. అక్కడి పారిశ్రామికాభివృద్ధి కనుగుణమైన మార్కెట్" అని వాలెస్ ఆకరపత్రంలో విశదీకరించాడు. చైనాకు ప్రయాణం కావడానికి ముందు ఆయన ఈ కరపత్రాన్ని వ్రాశాడు.

ఆసియాఖండ భవిష్యత్తును గురించి "పసిఫిక్‌లో మన కర్తవ్యం" అనే కరపత్రంలో అమెరికా ఉపాధ్యక్షుడు హెన్రీ వాలెస్ ఈ క్రింది అభిప్రాయాలను కూడా వెలిబుచ్చుతున్నాడు.

"అమెరికా ఖండ ప్రజల స్వాతంత్ర్యాభ్యున్నతి ఆసియాఖండ స్వాతంత్ర్యంపైనా, అభ్యున్నతిపైనా ఆధారపడివున్నవి. చైనాబౌన్నత్యస్థానాన్ని, రష్యా అమెరికాల నూత్న సంబంధాన్ని, ప్రాచ్యఖండంలో సామ్రాజ్య అస్తమయాన్ని, ఆస్ట్రేలియా, న్యూజీలెండుల వాంఛలను దృష్టిలో పెట్టుకుని పసిఫిక్ రాజ్యాల పరిస్థితిని మనం పునరాలోచించడం అవసరం. ఆసియాఖండ రాజ్యాలు కేవలం రాజకీయ, ఆర్థిక సమానత్వాలనే లక్ష్యాలుగా పెట్టుకుంటే లాభంలేదు. వ్యవసాయ సామర్థ్యాన్ని సాధించాలి. తగినంత ఆహారం లేకపోయినందువలా వ్యాధివ్యాప్తివల్లా ఆసియాఖండ రాజ్యాల ప్రజలలో విస్తారంగా దౌర్బల్యస్థితి కనిపిస్తున్నది.

నూటికి 80 వంతుల మందికి చదవడమూ, వ్రాయడమూ రాదు. ప్రాచ్యఖండ ప్రజలు ఇప్పుడిప్పుడె పురోగమనం 1911 ప్రారంభమైనది చెప్పవచ్చు. సన్ యెట్ సేను నాయకత్వముకింద చైనా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించుకున్నది. ఆసంవత్సరంలోనే ఆసియాఖండంలో రిపబ్లికను ప్రభుత్వస్థాపనకు తొలిసారి జరిగినకృషి అదే.....వలసరాజ్యాలకు దాస్యవిముక్తి చేకూర్చడమంటే రాజకీయ దాస్యాన్ని తొలగించడం మాత్రమే కాదు. ఆర్థిక పునర్నిర్మాణం కూడా జరగాలి. మిత్రరాజ్యాలు సాధించే అతిమి విజయాన్ని ఇందుకై వినియోగించాలి.

అమెరికా స్వీయక్షేమం నిమిత్తమైనా, భారతదేశానికి దక్షిణ ఈస్ట్ ఇండీస్ కు, పసిఫిక్‌లోని ఇతర వలసరాజ్యాలకు ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యం ప్రాప్తించేటట్లు చెయాలి. యుద్ధానంతరం పరాజిత జపానును సైతం స్వతంత్ర ఆసియా ఖండంలో చేర్చాలి.

ఇతర రాజ్యాలకు చెందిన వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యాన్ని ప్రకటించడం అమెరికా ఒక కార్యక్రమంగా పెట్టుకోలేదు.

అమెరికనులమాదిరి ప్రజాస్వామ్య ప్రభుత్వాలను స్థాపించుకోవాలని ఉద్యమించే ప్రజల ఆశయాలకు అమెరికా ఆమోదించి సహకారాన్ని చూపుతుంది. ప్రత్యేక పద్ధతిద్వారా స్వపరిపాలనకు ప్రజలను తర్ఫీదుచేసి పసిఫిక్ రాజ్యాలపై "ధర్మకర్తృత్వ అంతానికి ఒక నిర్ణీతతేదిని ప్రకటించాలి"

సర్ టి. ఎస్. వెంకటరామనుగారు

బొంబాయి, జూను 20: సర్ టి. ఎస్. వెంకటరామనుగారు, చెరకు నిపుణునకు నిన్నరాత్రి తాజ్‌మహలు హోటలులో దక్కను సుగరుఫ్యాక్టరీసు సంఘమువారు విందుచేసిరి. అధ్యక్షులను లాలుచంద హీరాచందుగారు, వారికి సన్మాన మొసంగుచు, కోయంబత్తూరు చెరకు పరిశోధన కేంద్రమునందు వెంకట్రామనుగారు గావించిన పరిశోధనలవల్లనే దేశంలో చక్కెర పరిశ్రమ యింత అభివృద్ధికి వచ్చినదనియు, డక్కనులో చక్కెర కర్మాగారములందు ఎక్కువ శ్రద్ధమాపిరనియు, వారి యెడల కృతజ్ఞత తెలుపుటకు సంఘమువారు వారికి రూ 10,000 కానుకయు, పి. యల్. నాయకుగారు రచించిన వారి జీవిత చరిత్ర గ్రంథమును బహూకరించుచున్నారనియు, తెలిపిరి.

సర్ వెంకట్రామనుగారు కృతజ్ఞత తెల్పుచు బొంబాయి రాష్ట్రంలో గూడ ఒక చెరకు పరిశోధన కార్యాలయం స్థాపించాలని సూచించిరి. కొద్దోడ్లలో తిరిగి చక్కెర వ్యాపార సౌకర్యములు తొలగిపోగలవు కనుక యీలోగా భారతీయ చక్కెర పరిశ్రమ మార్కెటులో నాటుకొని, విదేశాలపోటీకి నిలువగల్గియుండాలని హెచ్చరించిరి.

మరొక జర్మను రహస్యాయుధం

సారధిలేని విమాన స్థావరాలపై దాడి

లండను, జూను 20: జర్మనులు మరొక రహస్యాయుధము నుపయోగించుచున్నారని నేటిదినం ప్రకటింపబడినది. ఈ రహస్యాయుధం ఒక చిన్న చదరపుపెట్టె. ఇది ఆకాశంలోనికి ఎగచిమ్మబడగానే ప్రేలి అందుండి పొడుగాటి తెల్లటి లోహపు తునకలు వెదచల్లబడును. దీని వల్ల ఆ ప్రాంతంలోనున్న విమానాలముందు తిరుగు చక్రం ధ్వంసమై అని కూలిపోవునని శత్రువు ఆలోచన. కాని ఈ రహస్యాయుధంవల్ల మిత్రవిమానాలకు ఎట్టి నష్టము కలుగలేదని అధికారులు ప్రకటించుచున్నారు.

విరామదాడులు

ఫ్రాన్సులో పాస్‌డిక ప్రాంతాన జర్మనులు ఏర్పరచియున్న సారధిలేని విమానాల కేంద్రములపై నేటిదినం దాదాపు 8 వేల మిత్రవిమానాలు దాడిచేసి బాంబులువేసినవి. ఈ స్థావరాలన్నియు నష్టపరచ చేయబడెను. కడచిన 36 గంటలలో ఇట్టి స్థావరములపై నాలుగు భీషణ దాడులు జరుపబడినవి.

శత్రువుల ప్రచారం

కడచిన 5 దినములనుండి సారధిలేని విమానాలవల్ల బ్రిటనుకు అత్యధికమగు నష్టం కలుగుచున్నదనియు, బ్రిటను ప్రజలలో భీభత్సం వ్యాపించుచున్నదనియు జర్మను రేడియోద్వారా ప్రకటనలు గావింపబడుచుండెను. అన్ని వార్తలకు ముందు ఇందుకు సంబంధించిన వార్తలను వారు ప్రసారం చేయుచుండిరి. కాని నేటి దినమాత్రం ఈ విషయమై రేడియోలో ప్రస్తావన అల్పంగ వుండెను.

బర్మాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

సేన తారసిల్లటంలేదు మాపోసాంగ్ శాంగ్ గ్రామం మిత్రసేనల వశమైంది. చిండ్విన్ నదిపైనుంచి కప్లయిలు వచ్చే ఖారాసోం గూడా చేజిక్కింది. టుఫేమా నుంచి నిహంగమార్గాన 23 మైళ్లు.

అ. ప్రె. యుద్ధనిలేఖరి మంకేకర్ ఇల్లా వ్రాస్తున్నాడు:

మణిపూర్ రస్తాన, రస్తాకూర్చునా శత్రు తిరోగమనం శీఘ్రగతిన సాగుతోంది. 70 మైళ్లు రాయిదగ్గర మిత్రసేన విస్తరించి శత్రురహదారిని ఛేదించే ఎత్తులో వుండటవల్ల శత్రువు ఇంత ఆత్రంతో పోతున్నాడు మరోమిత్రసేన 25 మైళ్లతూర్పున ఖారాసోంను చుట్టికట్టింది. కొహిమాటు ఫిమాలమధ్య దూరం 24 మైళ్లు. చిండ్విన్ నుంచి జెస్నామి కొహిమారస్తాకు ఖారాసోం టుఫిమారస్తాకు, మార్గాలువున్నాయి. జెస్నామిరస్తాను మిత్రసేన లెప్పుడో ఛేదించి జెస్నామి నాక్రమించినము. రెండవ రస్తాన శత్రుసంచలనం కొంచెం తూర్పున కనిపిస్తోంది.

అటు మావ్‌సాంగ్ నుంచీ ఇటు ఇంఫాల్ నుంచీ వచ్చే సేనల ఇరుకున శత్రు సేన చిక్కుకుంటోంది. రాత్రంతా ఫిరంగుల పేల్చి నిన్న అరుణోదయంవేళ పురం ప్రవేశించాం.

మధ్యాహ్న మయ్యేసరికి ఎట్టి ప్రతిఘటనా లేకుండా టూఫిమా దాటిపోయాం. 80 వ మైలు రాయిదగ్గర వుండే మరాందాకా జపానువాళ్లు పోయారు. మరాం మనంపట్టుకున్నాం. వాళ్ళేదిదించారు ప్రయోజనం లేకపోయింది. ఇంఫాల్ రంగాన్ని కట్టుదిట్టం చేసుకుసేందుకు తూర్పుదిశకు శత్రువు బాగా ఉపసంహరించుకొంటున్నాడు. మూడురోజులుగా వాతావరణం కూడా అనుకూలంగా వుంది. నిన్నమబుకు ఆరుగంటలసేపు మేఘంవాన కనిపించినము. ఇవాళ మళ్లీ తెరిపిఇచ్చింది. విమానాలు తిరుగుతున్నాయి. మరాం పశ్చిమాన 21½ మైళ్లలో వున్న గ్రామంలో శత్రుసంచలనం కనిపిస్తోంది. ఇప్పుడు శత్రువుచేతుల్లో ఇంకా 30 మైళ్లే మణిపూర్ రస్తా వుంది.

టియాంజస్, జిప్ గ్రామాల నుండి శత్రువులు పారిపోతూండగా చాలా మంది చంపివేయబడ్డారు. మిట్కినాలో శత్రువు చాలా మొండిగా ఎదిరిస్తున్నా చాలా శత్రుస్థావరాలు పట్టుకోబడినాయి. జిప్ గ్రామం గూడా మిత్రసేనల వశమైందని బ్రిగేడ్ కార్యాలయ ప్రకటన తెలుపుతోంది.

గాజుతో గ్రనేడ్లు

ఇంఫాల్ యుద్ధరంగంలో కప్లయి కేంద్రాన్ని జపానువారు ఎదిరించినప్పుడు గ్రనేడ్లు లేకపోయాయి. అప్పుడక్కడ వున్న కేజస్ యస్ హామిల్టన్ పార్కర్ ఆర్. ఇ. అనే బుద్ధిమంతుడైన ఎటోనియా వాసి పాతసిగరెట్టు డబ్బాలతోనూ విరిగిన గాజుముక్కలతోనూ గెలిగ్నైట్ అనే పదార్థాలతో గ్రనేడ్లను తయారుచేసి జపానువారిపై ప్రయోగించారు.

గాంధిజి

(1-వ పేజి తరువాయి)

భండార్కరు ప్రాచ్య పరిశోధనాలయ పండితులగు డా॥ ఎస్. కే బెల్ వాల్కరుగారును, డా॥ ఆర్. ఎస్. పండేకరుగారును నేటిసాయంకాలము మహాత్ముని దర్శనము గావించి సదరు పరిశోధనాలయము వారు ప్రకటింపబూనుకొన్న విమర్శ సహిత మహాభారతమును గూర్చి మహాత్ముని కెరింగించిరి. ఈ గ్రంథప్రచురణ విషయమున మహాత్ముడు చాల శ్రద్ధగనబరిచెను.

పూనా శీతోష్ణస్థితియు, బొంబాయిలో కంటె పూనాలో యెక్కువ విశ్రాంతి చేకూరుచుండుటయు గాంధిమహాత్ముని ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడినట్లు కనిపించుచున్నది. నేడు గాంధిజీ ఆరోగ్యము యథాపూర్వాంగ కోలుకొన్నదని వారి కార్యదర్శి ప్యారీలాల్ గారు చెప్పిరి.

వలంటీరు ప్రశంస

ఎంతటి స్వల్పాంశాలు కూడా మహాత్ముడు విస్మరించడనటానికీ, ఎటువంటి వాళ్లను కూడా మరిచిపోడనటానికీ, జుహూలో తన బసవద్ద పరిచర్య సలిపిన స్వచ్ఛంద సేవక దళానికి గాంధిజీ వ్రాసిన లేఖే నిదర్శనం.

'జుహూలో సేవ మీకాం చేసినప్పుడు స్వచ్ఛందభటులు హృదయపూర్వకమైన సేవలు చేశారు. ఈశ్వరుడే వారికి సమాధాన మివ్వగలవాడు.' అని హిందీలో గాంధిజీ వారికి వ్రాసెను.

స్వచ్ఛందభటుల సహకారమే లేకుంటే తన విధులను తాను నిర్వర్తించి యుండజాలనని శ్రీ సరోజినీదేవి కూడా వలంటీరులకు వ్రాసిపంపెను.

డాక్టర్ ఖాన్‌సాహెబు

పెషావరు, జూను 20: సరిహద్దు రాష్ట్ర మాజీప్రధాని డా॥ ఖాన్‌సాహెబుగారు భార్యాసహితంగా నేటి ఉదయము ఫ్రాంటియర్ మెయిలులో బొంబాయికి బయలుదేరిరి. బొంబాయినుండి వారు గాంధి మహాత్ముని చూచుటకు పూనా వెళ్లెదరు. రాజకీయపరిస్థితులనుగూర్చియు, ముఖ్యముగా సరిహద్దురాష్ట్రమునందలి పరిస్థితులనుగూర్చియు ఖాన్‌సాహెబుగారు మహాత్మునితో చర్చింతురని తెలియుచున్నది.

గాంధిమహాత్ముని చూచినమీదట డా॥ ఖాన్‌సాహెబుగారు బొంబాయి తిరిగి వెళ్లి అచ్చట జులైమాసాంతమువరకును వుందురు. అ. ప్రె.

డాక్టరు ఖాన్‌సాహెబుగారు

గాంధి-వేవేలు ఉత్తర ప్రత్యుత్తరాలనుగురించి మాట్లాడుతూ కాంగ్రెసు నైతికతను మహాత్మాజీ స్పష్టపరిచాడనిన్నీ, కాంగ్రెసుపైన మోపబడిన అపవాదులకు జవాబు చెప్పాడనీ డా. ఖాన్‌సాహెబుగారన్నారు. గాంధీజీ జైలులనుంచి విడుదల కావటంచేత ప్రజలకు క్రమమైన నాయకత్వం ఇకమీదట అబ్బుతుందనీ, హిందువులు, ముహమ్మదీయులు ఏకీభవించి, గాంధిజీ నాయకత్వాన దేశస్వాతంత్ర్యాన్ని పొందదగుననీ డా. ఖాన్‌సాహెబుగారు హెచ్చరించారు.

బెంగాల్ మంత్రివర్గం

1-వ పేజి తరువాయి

ఆపోజిషను వర్గములకు చేరినవారు యావన్మంది సభలో లేనప్పుడు ఇట్టి తీవ్ర భేదాభిప్రాయములకు అవకాశ మొసగిన బిల్లుపై సమ్మతులు పుచ్చుకొనుట ఉచితమా అను విషయమై అధ్యక్షుడు ఆలోచించవలయునని ఫజులుహక్ గారు సూచించిరి. అధ్యక్షుడు ప్రత్యుత్తరమిచ్చుచు ఆపోజిషను వర్గమువారు సభనుండి వెడలిపోవలయునని తీర్మానించుకొనుట విధాయకరమగు విషయమనియు, శాంతిభద్రతా కారణంవల్ల సభా కార్యక్రమమును ఆపుదలచేయుటకు వీలు లేదనియు చెప్పిరి.

అందుపై ఆపోజిషను వర్గమువారందరు సభనుండి వెడలిపోయిరి. సవరణలు ప్రధాన ఉపపాదన వోటుకు పెట్టబడెను. సవరణలు వీగిపోయెననియు, ప్రధానఉపపాదన లెగ్గిరదనియు అధ్యక్షుడు ప్రకటించి సభను రేపటిదినం వరకు వాయిదా వేసిరి.

మరొక విశ్వాసరాహిత్య తీర్మానం

బెంగాలు మంత్రివర్గంలో వాణిజ్య పారిశ్రామిక శాఖల మంత్రి కె పాహీబు దీనుగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని అపోజిషను వర్గమునకు చేసిన ఒక సభ్యుడు నేడు పంపిరి. మంత్రి బి. పి. పెయిను గారిపై విశ్వాసరాహిత్యాన్ని తెలుపుటకై నోటీసు యివ్వబడిన 6 తీర్మానములపై చర్చ రేపటిదినం ప్రారంభమగును. ఉభయపక్షములవారు తమ బలాలను గట్టిపరచుకొనుచున్నారు.

కార్యదర్శి రాజీనామా

బెంగాలు రాష్ట్రపు క్షేమమును దృష్టియందుంచుకొని మంత్రివర్గం పనిచేయుట లేదని సూచిస్తు పార్లమెంటరి కార్యదర్శి బిరెనురాయిగారు తమ ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చిరి.

ఒరిస్సాప్రధాని రాజీనామా

మంత్రివర్గంలో మార్పు

పటనం, జూను 21: పర్లాకిమిడి మహారాజాగారు, ఒరిస్సా ప్రధానమంత్రి పదవికి రాజీనామా నిచ్చిరి.

గోదావరీశ మిశ్రాగారే కారణం

మంత్రివర్గం పార్టీలో ప్రస్తుత సంచలనమును అనుసరించి, నిన్నను పూరీలో గవర్నరుగారిని సందర్శించిన పిమ్మట తమ ప్రధానమంత్రి ఉద్యోగానికి రాజీనామా నిచ్చిరి. వారి రాజీనామా లేఖలో యిట్లు వ్రాసిరి: —

"నా మంత్రివర్గంలో కలతలు కలిగి, మాలోమాకేగాక కార్యాలయమునందు ప్రభుత్వోద్యోగులకు కార్యదర్శులకుగూడ చికాకు కలిగి, దైనందిన వ్యవహార నిర్వహణమునకు అడ్డు వచ్చినందున, నేను ప్రధాన మంత్రిపదవికి రాజీనామా నిచ్చుచున్నాను. సామరస్యంతో పనిచేయగల వేరొక మంత్రివర్గమును యేర్పాటు చేయుదును. నా నిర్ణయమును సహోద్యోగులకు తెలుపుచున్నాను."

గవర్నరుగారు ఇట్లు జవాబు పంపిరి:—

మంత్రివర్గంలో విభేదాలను గూర్చి మీరు తెలిపినలేఖ నేడే అందినది. మీరు వేరొక మంత్రివర్గము నేర్పరుచు నుద్దేశమున్నట్లు తెలిపినారు. అవసరమయిన యేర్పాటులు నేను చేయువరకు మీ సహోద్యోగులు యింకను ఉద్యోగాలు వీడకుండా ఉండ గోరుచున్నాను.

గోదావరీశ మిశ్రాగారు, విద్యాశాఖ మంత్రి ఫుజ్జారునకు ప్రయాణం జూను 3వ వారానికి వాయిదా వేసిరి. అ. ప్రె.

సరళాదేవి హామీ

శ్రీమతి సరళాదేవిగారు, కాంగ్రెసు శాసన సభ్యురాలు 5 వ తేదీన ప్రధాన మంత్రికి లేఖ వ్రాయుచు, మంత్రివర్గమున పర్లాకిమిడి మహారాజాగారి నాయకత్వము నందు తనకు పూర్తిగా విశ్వాసంకలదనియు "గోదావరీశ మిశ్రాగారు దేశానికి హాని కలుగజేస్తున్నారు కనుక వారిని మంత్రివర్గమునుండి తొలగించి కొత్త మంత్రులను ఎంచునపుడు నన్ను సంప్రదించితే, నా కాంగ్రెసు పార్టీ సభ్యుల సహాయంకూడా మీకు చేకూరుస్తాను" అని ఆమె వ్రాసెను. (ఒ. వి.)

చైనా భారతదేశ సంబంధములు

మద్రాసు జూను 21: స్థితిగతులు ఉపద్రవకరముగానే యున్నవి. ఐనను చైనా యీ కష్టములను దాటునని నమ్ముచున్నాను. చైనాబలము శిథిలమగు నవకాశ మెంతమాత్రము లేదు' అని చుంకింగులో ఇండియా ఏజంటు జనరలుగా నుండి ఆరు నెలలు నెల్లపుపై భారతదేశము తిరిగి వచ్చిన శ్రీ కే. పి. ఎస్. మెనన్ గారు నేడు చెప్పిరి.

భారతీయులయెడల చైనావారికి నిజమైన ప్రేమ ఆదరభావములు. భారతీయుల భావములను చైనావారికిని, చైనావారి భావములను భారతీయులకును తెలియజెప్పుట నా ప్రథమ కర్తవ్యమని నే నెల్లప్పుడు తలచుచుంటిని.'

చైనాలో నోట్ల చలామణి విపరీతంగా నున్నదనియు, ధరలు విపరీతంగా పెరిగిపోవుచుండెననియు, ఈ అనర్థమును ప్రతిఘటించుటకు యిప్పుడు కొన్ని చర్యలవలంబింపబడెననియు మెనన్ గారనిరి. 'దేశములోనికి ఎక్కువ సరుకులు వచ్చుటొక్కటే ఇందుకు ప్రతిక్రియ. ఇందుకుగాను బర్మారోడ్డును తెరుచుట ముఖ్యము' అని మెనన్ గారనిరి.

ఉర్లగడ్డ కొరత

మదరాసు, జూను 21:

పంట తక్

ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు



నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరిన వారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

పొగాకు వ్యాపారము,

బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

మరిన్ని యౌవ్వనము



ఓంప్రోస్

అసమానమయిన టానిక్

డిస్ట్రిబ్యూటర్లు: ఇ. సి. యమ్. పోస్టు బాక్సు 250, మద్రాసు.

అందరు ప్రధాన కెమిస్టులవద్దను దొరుకును.

కారణమేమీలేకుండా
బిడ్డ
ఏడ్చినప్పుడు

ఆహారం పిత్రపిత కాదనం లేకనో, లేక ఎవో బ్రేగ్గం సడలనిలో లోపంచేతనో ఏవో చిన్ని కడుపు బాధపడుతున్నదని సూచిస్తున్నాడు. పొరగావున్న రాట్నాగా, వాయువునాని తగ్గడానికి సత్వ ప్రచారాధరం కాకుండా ఆసడానికి గ్రైప్ వాటర్ ఇ. టి. యిచ్చి అరికట్టి బవ్వకుండ అవసరం. అని పూర్తిగా నిరపాయకరమైనది. మీరు నిర్భయంగా

అతనికి గ్రైప్ సిరప్ ఇవ్వండి

సెల్లింగ్ ఏజంట్లు: బెస్ట్ అండ్ కో, లిమిటెడ్.

GBK-6-TG



మీరు కొండలకు వెళ్లలేకపోతే...

దానికిబదులు

వింకోలా

మీకు మంచి ఆరోగ్యదాయకంగా వుంటుంది. అది విటమినులు కలిసిన ఆదర్శప్రాయమగు టానిక్కు.

మద్రాసు డిపో మేనేజరు.

వి. పి. శివంగారు,

114, నైనియప్పనాయక్ వీధి. పి. టి., మదరాసు.

SPW

STANDARD PHARMACEUTICAL WORKS LTD.

CALCUTTA

ST-9

కర్నూలు జిల్లా ఆహారసంఘం

సంద్యాలలో సమావేశము

(స్వకీయ విలేఖరి)

సంద్యాల, జూను 19 కర్నూలుజిల్లా ఆహారసంఘ సమావేశము గత ఆదివారం నోజున యిచట ఏర్పుల్సు అసోసియేషను ఆవరణమందు జరిగెను. జిల్లాకాంగ్రెసు ప్రముఖులను డాక్టరు కైప సుబ్రహ్మణ్య శర్మగారు సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

జిల్లా అన్నిప్రాంతములనుండియు కాంగ్రెసువారులు, కమ్యూనిస్టులు, రైతు సంఘప్రతినిధులు పలువురు సమావేశమునకు హాజరై యుండిరి.

దేశపు ప్రస్తుత ఆహారసమస్య దాని పరిష్కారోపాయములను గూర్చి, జిల్లా కమ్యూనిస్టుపార్టీ అర్గనైజరగు కోనేరు రాజగోపాలరావుగారును, జిల్లా రైతు సంఘాధ్యక్షులు సి. పుల్లారెడ్డిగారును, జిల్లా కాంగ్రెసుసంఘ సంయుక్త కార్యదర్శి ఆర్. కె. రామలింగారెడ్డిగారు తొమ్మండ్రి లక్ష్మీ నరసయ్యగారును వై. స్వామిరెడ్డి గారు, యితరులు ప్రసంగించిరి.

ఈ దిగువ తీర్మానములు ఆమోదించబడెను.

ప్రస్తుతపు దేశదుస్థితిని వివరించి ప్రజల విశ్వాసం చూరగొన్న వివిధ పక్షజాతీయ ప్రభుత్వం కేంద్రములో వుంటేగాని దేశాన్నెదుర్కొన్న తిరోమాన్నుండి జపాను దురాక్రమణనుండి రక్షింపజాల దనియు, పై వుద్దేశములు నెరవేరుటకుగాను కాంగ్రెసు నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని సభవారు కోరుచూ తీర్మానించిరి. ఆంధ్రరాష్ట్రంలో ప్రజాసమ్మత ఆహారకమిటీనేర్పరచి బెంగాలు ఒరిస్సా మలబారు ప్రజానీకానికి వుచిత ధన వైద్యసహాయ మొనర్చవలసినదిగా ఆంధ్ర ప్రజలకు కోరి అందులకు వుచితరీతిని కృషిజేయ సభవారు తీర్మానించిరి. ప్రస్తుతమున ప్రభుత్వమువారు నిర్ణయించిన ధాన్య సేకరణ విధానము మూలమున ప్రజలందు నేర్పడిన ఆందోళనను దెల్పి క్రింది వుద్యోగస్థుల జబర్దస్తీలేకుండా ప్రవర్తించి ప్రజా సహకారంతోనే యీవిధానాన్ని అమలు జేయవలసినదిగా ప్రభుత్వమువారిని కోరిరి

సంద్యాల చెరువు క్రింద పండించిన ఎండికారు ధాన్యమునకు కర్నూలుజిల్లా కలెక్టరుగారు నిర్ణయించిన ధర మూలమున ఆహారధాన్యపు ధర యింకా ఎక్కువగా పెరుగుటకు అవకాశం గల్గుచున్నదనియు, అందువలన ప్రస్తుతము యిచట కొనుచున్న ధాన్యమునకు, యికరచోట్లనుంచి తెప్పించు బియ్యపుధర కీతిగా గిట్టుబాటగునట్లు నిర్ణయించవలసినదిగా సభవారు ప్రభుత్వం వారిని కోరిరి. జిల్లాలో విషయాలన్నిటిని సమగ్రంగా ఆలోచించి, తగిన ప్రజాసహకారంతో ధాన్యసేకరణ విధానాన్ని అమలుపర్చుటకు, తదితర ప్రజాసమస్యలు పరిష్కరించుటకు, యీ జిల్లా ప్రజాక్షామ నివారణకమిటీని ప్రభుత్వం నడిపించాల్సిందిగా సభవారు కోరుచూ, యీ కమిటీ నుండి నలుగురు ప్రతినిధులనైనా ప్రభుత్వపుజిల్లా ఆహారకమిటీలో సభ్యులుగా దీసుకొనవలసినదని ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి.

జిల్లా ఆహార సంఘముగా యీ దిగువ వారలు సభవారిచే ఎన్నుకొనబడిరి.

శ్రీయుత చంద్రా వెంకటరెడ్డి యం. ఎల్. ఏ. గారు (అధ్యక్షులు); శ్రీయుత దాదేఖాన్ షిరాని సాహెబుగారు (ఉపాధ్యక్షులు); శ్రీయుత సి. పుల్లారెడ్డిగారు (ప్రధాన కార్యదర్శి); శ్రీయుతులు వై. స్వామిరెడ్డి, కె. వెంచిరెడ్డిగార్లు (సంయుక్త కార్యదర్శులు).

దేవనా: స్థానిక పురపాలకసంఘం కృషిఫలితముగా ఏర్పడిన బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం ఈ 18 వ తేదీన డిప్యూటీకలెక్టరు యం. రహీం తుల్లా సాహెబ్‌గారిచే జరుపబడెను.

గలవవరం. రుద్రరాజు వెంకట్రాజు గారియింట అగ్నిప్రమాదంలో దాదాపు 25 ఇళ్లు పనిరాకుండ్రతి అయినవి. నష్టం 20 వేలుండునని తెలియుచున్నది. వెంకట్రాజుగారి శరీరము కొన్నిచోట్ల కాలినది. ఇప్పుడు వారికి కొంచెం నింపాదిగా వున్నది.

రాదేవల్లిగూడెం. కడుపట్ల వాస్తవ్యుడు మోటూరి సూర్యనారాయణ (14 సంవత్సరాలు) సుమారు 175 పురుగులు, బంగారు, చెంబులు వగైరా గృహసామగ్రిని దొంగిలించెనని పోలీసువారు అతన్ని అరెస్టు చేసిరి. 82 పురుగులు దొంగికినవి. పోలీసులు కేసు విచారణ చేయుచున్నారు.

పోంవరం ఈ గ్రామ రైతుమహాసభ మైనేని రామకోటయ్యగారి అధ్యక్షతను 17 వ తేదిని జరిగింది.

ప్రభుత్వసహాయం

సుమారు 2 సంవత్సరాలుగా నిర్భంగంలో వుంటున్న ఆర్. బి. రామకృష్ణ రాజు యం. యల్. ఎ. (చిత్తూరు)గారి కుటుంబానికి నెలకు 175 రూపాయలు అలవెన్సు నిచ్చుటకు ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు తెలియుచున్నది.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం

కార్యవర్గ సమావేశం

తెనాలి సేవసదన్ క్లబ్బులో 17 ఉదయమున ఆంధ్రదేశగ్రంథాలయపాలకవర్గ సమావేశము జరిగినది. అధ్యక్షులు గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారు కథకు రాని కారణమున మల్లెల శ్రీరామమూర్తిగారు అధ్యక్షత వహించిరి. ప్రధానకార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు సంఘమునకు సంబంధించిన వివిధ విషయములను సభలో ప్రవేశపెట్టిరి. కొంతవడి చర్చ జరిగినది.

తీర్మానములు

ప్రథమమున కస్తూరిబాయి గాంధి, మహాదేవదేశాయి, బేగ అజాద్, ఆర్. యస్. పండిట్, వేమవరపు రామదాసపంతులు గార్ల మరణమునకు తమ సానుభూతిని జూపుచు తీర్మానించినపిదప శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారి షష్టిపూర్తి పుణ్యదినసందర్భంలో సంఘపక్షమున సన్మానించుటకు వారిని ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘములో శాశ్వత గౌరవాధ్యక్షులుగా నుండుటకును తీర్మానించుచు, మద్రాసు యూనివర్సిటీవారు వారి లైబ్రేరియనులను మద్రాసు అసోసియేషన్ ద్వారా గ్రంథాలయోద్యమవ్యాప్తికి కృషి చేయుటకు అనుమతించినట్లే ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు తమ లైబ్రేరియనులను ఆంధ్రదేశములో వుద్యమవ్యాప్తికి పనిచేయుటకు అనుమతించవలయు నియు, గ్రంథాలయోద్యమమున గూర్చి తెలుగులో ఉపన్యాసము లిప్పించవలసినదిగా మద్రాసు రేడియోఅధికారులను కోరుచు, అఖిల భారత పత్రికా సంపాదకులు భారతదేశములో ప్రకటింపబడుచున్న పత్రికల డైరెక్టరీని ప్రకటింపవలసినదిగా సదరు సంఘం వారిని కోరుచు, తంజావూరుగ్రంథాలయములోని తెలుగు లిఖిత గ్రంథములను అచ్చువేయించుచున్న ఆంధ్రవిశ్వ విద్యాలయంవారిని అభినందించుచు, ఆంధ్ర గ్రంథాలయ సంఘపక్షమున ప్రచారకుని నియమించుచు తీర్మానములను గావించిరి.

25 వ గ్రంథాలయ మహాసభ కింగ రేణిలో జులై ఆఖరు వారంలో జరుపుటకు తీర్మానింపబడెను.

హిందీతరగతుల రద్దు

అనంతపురంజిల్లాబోర్డు చర్య నిరసనము

ధర్మవరం. శ్రీ హట్టి కేశవరావుగారి అధ్యక్షతక్రింద జరిగిన స్థానిక పౌరసభా సభలో కళ్యాణదుర్గం, పెనుగొండ, ధర్మవరం, ఉరవకొండ ఉన్నతపాఠశాలలలో హిందీతరగతులను ఎత్తివేయుచూ అనంతపురంజిల్లాబోర్డువారు గావించిన నిర్ణయమును విమర్శించుచూ తీర్మానం చేయబడెను.

శ్రీ. సత్యనారాయణగారు హిందీయావశ్యకతనుగురించి ఉపన్యసించిరి. జిల్లాబోర్డువారు తమ ఉత్తరువులను రద్దుచేసుకొనునట్లు ఆందోళన చేయవలయునని హెచ్చరించిరి.

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు దివ్యజ్ఞానసమాజమును గురించి ఉపన్యసించిరి.

కీ॥ శే॥ సర్ పి. సి. రే

జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను ధర్మవరం సరస్వతీలయ గ్రంథాలయ ప్రాంగణంలో జరిగిన బహిరంగసభలో సర్ పి. సి. రే మరణమునకు సంతాపము వెలిబుచ్చుచూ తీర్మానం చేయబడెను.

వల్లమోడు శేషాచారివరణము

వాలాజాపేట. ఉత్తర ఆర్కాడ్ జిల్లా ప్రసిద్ధకాంగ్రెసువాది యగు వాలాజ సుందరవరదనాయుడుగారి తండ్రి వల్లమోడు శేషాచారిగారు ఈ 15 వ తేదిన మరణించినారు.

వీరివయస్సు 79 సంవత్సరాలు. ముగ్గురు కొడుకులు, ఒక బిడ్డను కుమార్తెగలరు.

గుత్తిరైల్వేపనివారి సభ

గుత్తి. పాళిగారి అధ్యక్షతను 17 వ తేదీన జరిగిన యం. యస్. యం. రైల్వే కంపెనీ కార్మికుల సభలో ఇంజనీరింగు శాఖ కార్మికుల కష్టాలనుగురించి చర్చించినమీదట తీర్మానములు కొన్ని గావింపబడెను.

"లోకో" కార్మికులలో చాలామంది బయటిగ్రామాలనుంచి వచ్చి పని చేస్తున్నారని, వీరికి మధ్యాహ్నం యెండవేళ లప్పుడు విశ్రాంతి తీసుకోడానికి గాను ఒక ప్రత్యేక షెడ్ కట్టించాలనీ కోరుతూ తీర్మానించారు.

రైల్వే కూలీల బిడ్డలకు, ఉద్యోగాలు యిచ్చు విషయంలో, కొంతి రిసర్వేషన్ అవకాశాలు యివ్వాలనీ, యిందును గురించి చీఫ్ ఇంజనీరుగారు క్రింది అధికారులకు ఉత్తరువులివ్వాలనీ కోరుతూ తీర్మానించినారు.

హోలో మోపతి వైద్యము

మా కాలేజీలో హోలోమోపతివైద్యము నేర్పబడును. వైద్యోపయోగా చదువు పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 2 అణాలు తపాలుచీటి పంపుడు.

హోలోమోపతి మెడికల్ కాలేజి,

కింతాడికోటపాడు పోస్టు,

చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా

LOVE LETTERS

Confidential correspondence between two souls A rare collection of 28 private Letters of Love and Romance. Best booklet for lovers. Price Rs. 1/4. postage -/4/- 7(2-56)

KARTAR SINGH ATISH,

59, Lal Chauk, LAHORE.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహపుపుళ్లు, సెగ, సమాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల రంగులు, మూత్రపుమంట, శ్రీలకనుమవ్యాధులకు పథ్యయోగం. అన్నపానములకు చందినిఅత్తరుసహా నెట్టు రు 2-1. పోస్టేజి రు 0-9-9.

పి. శి. ఏ. అండు కంపెనీ,

ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

మదరాసు బ్రాంచి:—7, కీనుమెడతీపిథి, జార్జిటౌన్, సెలెక్టు టాకీస్ ఎదురుగ.

జూయల్సు అమర్చిన గడియారములు

సరియైన టైమును చూపును. గట్టి మరలు కలవి. దీర్ఘకాలము పని చేయును. అందమైన ఆకారము కలవి. 3 సంలు పూలీడువ్యవధి యు ను. క్రోమియం రేటు రు 16/8/- లు. మేలురకము రు 18/- లు. లేడీసైజు రు. 20/- ఉత్తమమయినది రు 22/- లు రెక్టాంగ్యులరుది రు 26/- లు రోల్డుగోల్డు స్టీలెదు రు 38/- లు. రోల్డుగోల్డు పది సంవత్సరములు పూచీ ఇవ్వబడినది రు 45/- లు. పోస్టేజి అ 10 లు. రెండుగడియారములు ఒకేమారు కొనిన ఉచితము.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):



దానంతట అదే తడవ అనేక మార్లు పేల్చును. మీరుకొంగలను, జంతువులను వీటి వల్లబెదిరించి మిమ్ములను కాపాడుకొనవచ్చును వెల రు 6 లు మేలురకము రు 8/- ఉత్తమమైనది రు. 12/2/- వారంటీతో ఉచితము. పోస్టేజి రు. 1/4/-

CALCUTTA WATCH CO. (Sec 396)

Post Box No. 12203, Calcutta.

ఫోన్. 31449. Grams : 'Goelfriend'.

తగిన వ్యాపారమా?

సుప్రసిద్ధమయిన పురాతన సంస్థయగు

గోయెల్ బ్రదర్సు అండ్ కో., లిమిటెడ్.

నవ్‌సారి ఛేంబర్స్, ఫోర్టు, బొంబాయి.

వారిని సంప్రదింపుడు.

రెడీ అండ్ ఫార్వర్డ్డు: దూది, వెండి బంగారం, మిరియాలు (Black-Pepper) వగైరాల డీలర్లు.

బొంబాయి వ్యాపారపు డెయిలీరిపోర్టు, వ్యాపారమతలు తెప్పించుకొనుడు.

పోస్టర్ చిత్రపటముల పోటీ

రూ.1000-ల బహుమతులు

సైన్యములలో చేరవలసిందని ప్రజలకు ప్రబోధించుతూ పోస్టర్ పటములను చిత్రించు భారత చిత్రకారులు పెద్ద కొక్కపు బహుమతులను గెల్చుకొనుటకు ఇది మంచి అవకాశము. మొదటి బహుమానము రు500 రూపాయలు. రెండవ బహుమానము 300 రూపాయలు. మూడవ బహుమానము 200 రూపాయలు. పోటీకివచ్చిన చిత్రపటములలో ఈ బహుమతులను గెల్చుకున్నవిగాక, మిగతా పటములలో వేనినయినా మేము ఉపయోగించుకొనుటకు తీసుకున్న యెడల, వాటికి సాధారణ మార్కెట్ ధరల ప్రకారము సొమ్ము యివ్వబడును.

1. విషయము : భారత కాల్బలంలోగాని, భారత నౌకాదళంలోగాని, భారత వైమానికదళంలోగాని చేరవలసిందని ఏర్పిత్రగానయినా నచే ఉద్బోధించుచూ పటములను చిత్రించవలెను. దేశభాషలలో వ్రాసిన పటములకు యెక్కువ ప్రాముఖ్యము యివ్వబడును. దేశభాషలో వ్రాసిన ప్రభోరము యొక్క అనువాదమును, పోటీదారుని పేరును, విలాసమును ఆ పోస్టరు వెనుకవైపున ఇంగ్లీషులో వ్రాయవలయును. ఈ పోస్టరులను గ్రామవాసుల కుద్బోధించుటకు వుండవలెను, అంతేకాకుండా, పటములు, పాటిపై వ్రాయు హెచ్చరికలు సార్థకమైనంతగా సుందరగ్రాహ్యమైనవిగా వుండవలెను.

2. సైజు : పూర్తి చెయ్యబడిన పటములను (చిత్ర పటములను కాదు) మాత్రమే పంపవలెను. పటముయొక్క పొడవు 30 అంగుళములు, వెడల్పు 20 అంగుళములు వుండవలెను. లిథోగ్రాఫ్‌లో అనురంగుభేదరహిత పటములకు ఉపయోగించవచ్చును. చిత్రపటములు కాటిలు తీసుకొనుటకు వీలుగా వుండవలయును.

3. ఆఖరు తేదీ : ఇందులో పోటీ చెయ్యదలచినవారు తమ పోటీ పోస్టరులను 1944 సం, జూలై 22-వ తేదీలోగా ఎ. టి. 2 (ఇ) రాల్‌టీల్, సిమ్లా విలాసమునకు పంపవలయును. పటములకు తిరిగి తపాలు పంపవలసిందని కోరునట్లయితే అందుకు సరియగు పోస్టల్ బిళ్ళలను పైపటములతో పాటు పంపవలెను.

4. నిర్ణయము : రిజిస్టరింగు తైరెక్టరుచే ఎన్నుకోబడిన న్యాయనిర్ణేతలు ఈ పోటీ బహుమతుల నిర్ణయము జరుగును. ఈ సందర్భంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

5 ఫలితములు : ఈ పోటీయొక్క ఫలితములు ఇచేవార్తా పత్రికలో ఆఖరు తేదీ తరువాత సాధ్యమైనంత త్వరలో ప్రచురింపబడును.

6. బహుమతులు పొందిన పటములు, ఉపయోగించుకొనబడిన యితరపటములు ఎ. టి. 2 (ఇ) టి. హెచ్. క్యూ. సిమ్లావారి స్వంతమైపోవును.

7. యూరోపియన్ చిత్రకారులుగాని, ఇటివరకే ఇండియా ప్రభుత్వము వారికొరకు పనిచేస్తున్న చిత్రకారులుగాని, ఆర్టిస్టుగెడ్ అడ్వర్టయిజింగ్ ఏజన్సీల చిత్రకారులుగాని ఈ పోటీలో పాల్గొనకూడు.

శ్రీ గనోక్సెల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు



చౌపాటీ సముద్రతీరము - బొంబాయి.



టాంకో సేల్స్ డిపార్టుమెంటు మద్రాసు - పిక్చిరాబాదు.

హామామ్ సబ్బు యొక్క ఆకారాకారము గమనించుడు. దాని బరువు నందు మార్పు ఏ మాత్రము లేదు.

స్వసాధారణమైన ఈ స్థలములో, వేలకొలది బొంబాయి పురజనులు ముదముతో అనదినము స్నాన మాచరించుట కేతెంచుదురు.

అట్లే హిందూదేశమందు లక్షలాది జనులకు, సుగంధ పరిమళమై పోయినిచ్చు హామామ్ సబ్బుతో స్నాన మాచరించుట సంతోషదాయకము.

హామామ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్., తాతాపురం - బొంబాయి.

ఈ స్వామీజీ రచన అద్భుత జోస్యము. తాయత్తుల మహాత్మ్యమునకు ఆంధ్రదేశమునను, హైదరాబాదు సంస్థానమునను మిక్కిలి పేరు పొందియున్నారు. వీరి తాయత్తులు మృత్యుముఖమున నున్నవారినిగూడ రక్షించినవి. తమ స్నేహితులకోర్కెపై వీరు ప్రజోపయోగార్థము హైదరాబాదులో స్థిరనివాస మేర్పరచుకొనుచున్నారు. వీరితాయత్తులను హస్సేన్ చేర అండ్ సన్ అనుపేరుతో ఇచ్చెదరు. ఇప్పుడు వీరు మద్రాసు (89, మౌంట్‌రోడ్డు, తేనాంపేట) లో బసచేయుచున్నారు.

యస్. బలరామమూర్తి,
భాగస్వామి: స్టోర్సు మార్కెటింగ్ కంపెనీ, మద్రాసు.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

కేవలము సరి క్రొత్తది

కేరళ సాలిడ్ డెంటిఫ్రయిస్

దంతముల పరిశుభ్రతకు శ్రేష్ఠమైనది

శాస్త్రీయముగా తయారు చేయబడి సరసమైన ఖరీదు నిర్ణయింపబడినది. అందమైన బేక్‌లయిట్ ట్యూబులలోను అట్టల రీఫిల్స్‌లోను దొరకును. తయారు చేసినది.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S. I. 3. (ప్రభుత్వ సంస్థ)

మా ప్రొడక్టులు.....

డక్ బ్యాక్

వాటర్ ప్రూఫులు

మరియు

రబ్బరుగుడ్డ	గాలి రంగులు
వేడిసీల్ల సంచులు	గాలి కుషనులు
మంచుగడ్డ సంచులు	సర్జికల్ తొడుగులు
గాలి తలగడలు	సర్జికల్ గుడ్డలు వగైరా

మరియు

వాటర్ ప్రూఫ్
ప్రయాణ పరికరములు

* ఇండియా అంతటను వాడబడుచున్నవి *

BENGAL WATERPROOF WORKS(1940)Ltd.

Factory and Head Office:—PANIHATI, 24-Parganas (BENGAL)
Nagpur Factory:—Cotton Market, Ghat Road, Nagpur.
Bombay Branch:—377, Hornby Road, Fort, Bombay.
Calcutta Show rooms;—12, Chowringhee and 85, College St.

సుగంధికా సరస్వతి తైలము

మాడుకు మర్దించిన:—మెదడుకు బలము, చల్లదనము, జ్ఞాపకశక్తిని యిచ్చి పోటు, నాడు పోగొట్టుటలో వజ్రాయుధము వంటిదని పేరుపొందినది.

కంటిలో రాత్రులు వేసిన:—పొర, మంట, దురద, నీరుకారుట, పోగొట్టి కంటికి కాంతిని, సుఖనిద్రను యిచ్చునని అనేక మంది వాడి ఆనందించుచున్నారు.

ముక్కులలో వేసిన:—పీనస, పార్శ్వపు నొప్పి, పిచ్చి పోగొట్టుచున్నదని ఖ్యాతి వహించినది.

చెవులలో వేసిన:— హోరు, పుండు, మందము, మూసుటలో మంచి శక్తి వంతమయినది.

శరీరమునకు రాచిన:—దురద, చిరుదు, మచ్చపోగొట్టి మంచి కాంతిని యిచ్చును.

గోళ్లు మెదల్చు అనేక యోగ్యతాపత్రములు పొందియున్నది.

గుణములేదని చెప్పువారికి మా యేజంట్లు దాని ఖరీదు వాపసు యిస్తారు. 10 సంవత్సరాలలో ఒక్క సీసాకూడా మాకు తిరిగి రాలేదు.

ది ఈస్టరన్ మెడికల్ వర్క్స్, కాకినాడ.

చేనేత పరిశ్రమకు క్లిష్టపరిస్థితులు

పారిశ్రామికులకు నూలుసప్లయి విషయమై ఇబ్బందులు

రేపల్లె తాలూకా చేనేత పారిశ్రామికసభ

[మా ప్రత్యేక ప్రతినిధి]

కనగాల: వర్తమానకాలంలో చేనేతపారిశ్రామికులు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారనీ, ముఖ్యంగా, నూలు సప్లయి విషయమై ప్రభుత్వంవారి ప్రస్తుత విధానము చాలా అసంతృప్తికరంగా వుందనీ, ఈ విధానంవల్ల దొంగమార్కెట్లు వృద్ధియగుట పరిశ్రమ క్షీణించుట జరుగుతూవుందనీ రేపల్లె తాలూకా చేనేతపారిశ్రామికులసభ కరుదెంచిన చేనేతపారిశ్రామిక సంఘప్రముఖులు నివేదించినారు. సభాధ్యక్షులు ఆకురాతి లక్ష్మయ్యగారు పారిశ్రామిక వృద్ధికి ప్రభుత్వంవారు చెయ్వెంటనే చేయవలసిన పనులను సూచించిరి. ప్రతిజిల్లాకూ ఒక కేంద్ర సహకార నూలుసప్లయి సంఘం ఏర్పడినగాని ఈ సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాదను అభిప్రాయం పారిశ్రామికుల్లో బాగా పెరిగిపోయింది.

సభలో పాల్గొనుటకు జిల్లాలోని చేనేత పారిశ్రామికసంఘ ప్రముఖులు పలువురు విచ్చేసిరి. సభ సందర్భంలో చేనేత వస్త్ర ప్రదర్శనముకూడా ఏర్పాటుచేయబడినది. తాలూకాలోని పారిశ్రామికులు హెచ్చుమందివచ్చియున్నారు. ఆహ్వానసంఘం వారు సంతృప్తికరముగ నేర్పాట్లుచేసిరి.

ఆహ్వానసంఘాధ్యక్షులు మాచర్ల సుబ్రహ్మణ్యంగారు తమ స్వాగతోపన్యాసమునందు రేపల్లె తాలూకాలో చేనేత పారిశ్రామికులు పడుచున్న ఇబ్బందులను వివరించి, సభాసదులకు, అధ్యక్షులకు, తదితర ప్రముఖులకు, ప్రతినిధులకు స్వాగతమొసంగిరి.

మాచర్ల సుబ్రహ్మణ్యంగారి ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము

చేనేత పరిశ్రమ అతి పురాతనమైన పరిశ్రమ. వ్యవసాయము తరువాత హెచ్చు ప్రజలకు జీవనము కల్పిస్తూవుంది. కాని యంత్రయుగ ప్రారంభముతో దేశీయబట్టల మిల్లులపోటీకి తట్టుకొనలేక యీ పరిశ్రమ పతనమై పోతూవుంది. ఈ పరిశ్రమధారముగావున్న 2 కోట్ల పారిశ్రామికుల ఆర్థిక స్థితి నానాటికి దిగజారిపోతున్నది. మన చేనేత పారిశ్రామికులు ఆర్థికముగ గాక, సాంఘికముగా, రాజకీయముగా దేశములో అన్నిస్థాలకంటె యెంతో వెనుకబడియున్నారు. ఈ పారిశ్రామికులలో విద్యాధికులు లేరు.

యుద్ధముకాగానే అమాయకులైన యీ పారిశ్రామికులు వారి పరిశ్రమ అభివృద్ధి కాగలదని ఆశించిరి. పాపము వారు వారి పరిశ్రమకు కావలసిన ముడిపదార్థములకు పెట్టుబడిదారులమీద ఆధారపడి యున్న సంగతి గమనించలేకపోయిరి. యుద్ధము కారణముగ బట్టలకు గిరాకి చ్చినది. కాని అందువలన చేకూరిన లాభము చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరాచేసిన మిల్లులకు చెల్లుబడి అయింది. కష్టించి బట్టనేసిన చేనేత పారిశ్రామికునకు మాత్రం చాలీచాలని గంజి. నూలు ధరలు విపరీతముగా పెంచబడినవి. చేనేత పారిశ్రామికుల్ని కూందోళనా ఫలితముగా ప్రభుత్వమువారు నూలు ధరలను కంట్రోలుచేసిరి. కంట్రోలు ధరలకు నూలు లభించగలదని పారిశ్రామికులు ఆశించిరి. గాని మిల్లులు, వర్తకులు నూలును దొంగమార్కెట్టులో కంట్రోలు ధరలకంటె హెచ్చు ధరలకు అమ్ముచున్నారు. ఈ హెచ్చుధరలకు అవసరమైనంత నూలు, కావలసిన రకముల నూలు లభించకున్నది నేకు చేనేత పారిశ్రామికుడు పనిచేసుకొనుటకు నూలు లేక యిబ్బంది పడుచున్నాడు.

సహకారసంఘములు

ఇండియా గవర్నమెంటువారి గ్రాంటు సహాయముతో యీ రాష్ట్రములో చేనేత సహకారోద్యమము ప్రారంభింపబడినది. మద్రాసు రాష్ట్రీయ చేనేత సహకార సంఘము మద్రాసులో నెలకొల్పబడినది. రాష్ట్రమంతటా ఆ సంఘమునకు అనుబంధముగా కొన్నిచోట్ల గ్రామ చేనేత సహకారసంఘములు స్థాపించబడినవి. పెద్దపెద్దమిల్లు పారిశ్రామిక వేత్తలచేనడుపబడుచున్న రాష్ట్రీయ చేనేత సహకార సంఘము గత 8 సంవత్సరములుగా ఇండియా గవర్నమెంటువారి ద్రవ్యసహాయమును వినియోగించుకొంటూ, యిప్పటికి తనకాళ్లమీద తాను నిలబడకయే గ్రామ చేనేత సహకార సంఘాలుమాత్రము 4 సంవత్సరాల కాలములోనే వాటికాళ్లమీద అవి నిలబడాలని శాసించి, అట్టి సంఘాలకు సబ్సిడీలను నిలుపుదలచేయడము చాల శోచనీయము.

నూలుసప్లయి సమస్య

మన గుంటూరుజిల్లా సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారుగారైన శ్రీ కె. నాగరత్నము జేవరగారు మన చేనేత సహకారోద్యమ వ్యాప్తికి యెంతో కృషిచేస్తున్నారు. వారు యీ జిల్లాకు విచ్చేసిన తరువాతనే యీ జిల్లాలో నూతనముగా 10 సంఘములను స్థాపించిరి. ఇప్పుడు 25 చేనేత సహకార సంఘములు పనిచేస్తున్నవి వారు త్వరలో మన పారిశ్రామిక కేంద్రము లన్నింటిలోను సహకార సంఘములు స్థాపించి, మన కృతజ్ఞతకు పాత్రులగుదురని నమ్ముచున్నాము ఇప్పుడుచేనేత పారిశ్రామికులకు కంట్రోలు ధరలకు నూలును అందించుటయే సమస్య రాష్ట్ర చేనేత సహకార సంఘమువారు ఈ సమస్య పరిష్కరించ పూనుకొన్నట్లులేదు అదురలనసే నేటికిష్టపరిస్థితులను గమనించిన మనజిల్లా పారిశ్రామికులు ఒకజిల్లా కేంద్ర నూలు సరఫరా సంఘము స్థాపించవలసినదని డిప్యూటీ రిజిస్ట్రారుగారిని కోరియున్నారు. డిప్యూటీ రిజిస్ట్రారుగారు మన కోర్కెను మన్నించి మనజిల్లా నూలు కేంద్ర సంఘ స్థాపనకు పూనుకొనెదరని విశ్వసించుచున్నాము.

నూలు సరఫరా సమస్యా పరిష్కారముతో మన చేనేత పరిశ్రమకు రక్షణ కలుగనేరదు. యుద్ధానంతరమున మన పరిశ్రమ మిల్లుపోటీకి తట్టుకొనజాలక నశించవలసివస్తుంది. చేనేత పరిశ్రమ రక్షణకు ప్రభుత్వమువారు తగినచర్య తీసుకోవలెను.

చేనేతపరిశ్రమ బోర్డు

కేంద్ర ప్రభుత్వమువారు అఖిలభారత చేనేత పరిశ్రమ బోర్డును స్థాపించుటకు సంకల్పించి ఆబోర్డు నిర్మాణమునకు సంబంధించిన చిత్తుసూచనలను వివిధసంఘాల అభిప్రాయములు నిమిత్తమై పంపినట్లు తెలియవచ్చినది. ఈ బోర్డు పూర్తిగ చేనేత పరిశ్రమ ప్రతినిధులతో కూడినదై వుండవలెను. యుద్ధానంతరమున చేనేతపరిశ్రమ మిల్లుపోటీకి తట్టుకొని బ్రతికివుండ గలందులకు గాను అనువైన ప్రణాళికను సిద్ధముచేయుటకు ఈ బోర్డుకు అధికారము వుండవలెను. భారతదేశములో వివిధయోగమునకు కావలసిన సుద్దకు రక్షాలవారీగా గాని, నేతనూనాల వారీగాగాని మిల్లుమధ్య చేతిమగ్గములమధ్య పంచవలెను. శాసనపూర్వకమైన యిట్టి రక్షణ చేనేత పరిశ్రమకు కల్పింపబడినానాడే ఈ రెండు కోట్ల చేనేత పారిశ్రామికుల ఆర్థికస్థితి అభివృద్ధి జెందగలదు.

శ్రీ ఆకురాతి లక్ష్మయ్యగారి అధ్యక్షోపన్యాసము

సభ కధ్యక్షతవహించిన శ్రీ ఆకురాతి లక్ష్మయ్యగారు తమ యధ్యక్షోపన్యాసమున పరిశ్రమవృద్ధికి అనేక సూచనలను చేసిరి.

"యుద్ధము కారణముగ దేశములోవున్న వివిధపరిశ్రమలు యెంతో అభివృద్ధిచెందుచున్నవి. భారతదేశములో వ్యవసాయము తర్వాత హెచ్చు ప్రజలకు జీవనాధారముగావున్న చేనేత పరిశ్రమకూడ యుద్ధప్రారంభముతో అభివృద్ధికాగలదనే ఆశ పారిశ్రామికులలో ప్రబలముగనే వుండెను. కాని పరిస్థితులు వేరుగా పరిణమించినవి ఈపరిశ్రమకు కావలసిన నూలు, యితర ముడిపదార్థములకుగాను పెట్టుబడిదారులు సాగిస్తున్న మిల్లులమీద ఆధారపడవలసి వచ్చినందున చేనేత పారిశ్రామికుల స్థితి రోజురోజుకు క్షీణించి పోతూవుంది నూలుకు విపరీతముగా ధరలు పెంచబడినందున ప్రభుత్వమువారు కంట్రోలు ప్రవేశపెట్టవలసి వచ్చినది నూలుకు ధరలు నిర్ణయించిరి. రంగులకు కూడా ధరలు నిర్ణయింపబడినవి. చేనేత పారిశ్రామికునకు నిర్ణీతపు ధరలకు నూలు, రంగులు లభించగలవని ఆశించితిమి. కాని అధికలాభాలకు అలవాటుపడిన మిల్లులు, వర్తకులు నూలును దొంగమార్కెట్టులో అమ్మసాగిరి. దొంగమార్కెట్టులో కూడా మామూలు చేనేత పారిశ్రామికునకు నూలు లభించుట లేదు. పదిమగ్గాలు నేయించుచున్న పాహుకార్లకు మాత్రము దొంగమార్కెట్టులో నూలు లభిస్తున్నది గాని, స్వతంత్ర చేనేత పారిశ్రామికుని మొర ఆలించే నూలు వర్తకుడు లేడు దేశములో నూలు కొరతవుందా అనుకుంటే అది లేదు. ఈ రాష్ట్రములో నెలకు 50 వేల బేళ్ళ నూలు తయారగుచున్నటులు రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారు చెప్పుచున్నారు. ఈ రాష్ట్రములో వున్న 3,50,000 మగ్గాలకు నెలకు 25 వేల బేళ్ళ నూలు కావలయును. ఇంకా యితరవిధంగా అమ్ముకొనుటకు నెలకు 25 వేల బేళ్ళు మిగిలిపోవుచున్నవి.

ప్రభుత్వంవారి స్వంత కేంద్రాలు

"ప్రభుత్వమువారి సొంత సమష్టిచేనేత కేంద్రము లన్నవి. రాష్ట్రములో 200 చేనేత సహకారసంఘము లున్నవి. ఈ సంస్థలు చేనేతపారిశ్రామికు లందరికి అందుబాటులో లేవన్న విషయము అందరికి తెలిసినదే. రాష్ట్రము మాటయెందుకు? యీ తాలూకాలో 9 చేనేత సహకార సంఘములున్నవి ఈ సంఘాలు నూలు సరఫరాకు పూనుకొంటే చేనేత పారిశ్రామికు లందరూ కాకపోయినా హెచ్చుమంది వెంటనే యీ సంఘ సభ్యులుగా చేరుటకు అభ్యంతరము లేదు ఇప్పటికున్న సభ్యులకు కూడా యీ సంఘాలు నూలు సరఫరా చేయుటలేదు. ఈ సంఘాలు కూడా మామూలు చేనేత పారిశ్రామికునిమాదిరి దొంగమార్కెట్టులో నూలు కొనక తప్పదు. ఇటీవల మద్రాసుప్రభుత్వమువారు ఒక ప్రకటనలో "చేనేత సహకార సంఘాలకు యథాప్రకారము సరళమైన ధరలకు నూలు సరఫరా కాబడుచున్న"దని తెలియపర్చిరి. ప్రకటనలోవున్న ఆదరణక్రియలో మాత్రము లేదని చెప్పవలసి వచ్చినందులకు విచారిస్తూ వున్నాను.

బ్రతకువుందా అనే భయం

"నేటి పరిస్థితులు చూస్తూవుంటే చేనేత పరిశ్రమకు బ్రతుకువుందా అనే భయము రోజురోజుకు అభివృద్ధి చెందుచున్నది. చేతిమగ్గాలకు నూలు, యితర ముడిపదార్థములు సంఘములలో ప్రభుత్వమువారింకను అశ్రద్ధచేసినచో చేనేతపరిశ్రమ పూర్తిగ అంతరించగలదు.

"చేనేత పరిశ్రమాభివృద్ధికి సహకార సంఘములే శరణ్యములని చేనేత పారిశ్రామికులు నమ్ముచున్నారు. నేడు ప్రబలియున్న యీ దొంగమార్కెటును రూపుమాపవలె నంటే యీ సహకార సంఘాలే పూనుకోవాలి. అందుకు ప్రభుత్వమువారి సహకారము, సహాయము వుండాలి. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు తల్లిసంస్థగా వున్న రాష్ట్రీయ చేనేత సహకార సంఘము యీ ప్రమాదస్థితి యింతవరకు గుర్తించినటులతోచుటలేదు. ఆ సంఘమువారికి ప్రాథమిక సంఘాలలో సభ్యులుగా వున్న 20 వేల చేనేత పారిశ్రామికులతో మాత్రము ముడిపెట్టుకొని వుండాలని తప్ప రాష్ట్రములో వున్న 15 లక్షల చేనేత పారిశ్రామికుల యిబ్బందిని తొలగించుటకు తన ప్రణాళికను ప్రభుత్వమువారిచే అమలు పరిపించాలని అభిప్రాయము వున్నట్లు కూడా తోచుటలేదు. రాష్ట్రమంతటా వ్యాప్తిజెందియున్న నూలు సమస్యను జిల్లా కేంద్రసంఘములు లేక రాష్ట్ర చేనేత సహకార సంఘము ఒక్కటే పరిష్కరించజాలదు. ఈ పరిస్థితులలో ప్రతిజిల్లాకు ఒక కేంద్ర నూలు సరఫరా సహకారసంఘము స్థాపించుట అవసరము. ఈ కేంద్ర నూలు సంఘము జిల్లాలోవున్న ప్రాథమిక సహకార సంఘాలద్వారా నూలు సరఫరాసమస్యను పరిష్కరించగలదు. రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారు లోగడ తెనాలిలో వాగ్దానము యిచ్చియున్నటుల ఈ సంఘముయొక్క సభ్యులకు అవసరమైన నూలు కోటాలను మిల్లుల నుండి యిప్పించినచో చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా సమస్య త్వరలో పరిష్కారముకాగలదు. ఇందుకు ప్రభుత్వమువారు తగిన చేయూత నిస్తారని నమ్ముచున్నాను.

చేనేతపరిశ్రకు పునర్నిర్మాణము

"చేనేతపరిశ్రమకు పోటీ పరిశ్రమయైన మిల్లుపరిశ్రమ యుద్ధంలో సంపాదించుచున్న విపరీత లాభాలలో కొంతభాగమును యుద్ధానంతర మరమ్మతుకు ప్రత్యేకించుచున్నది. యుద్ధానంతర మిల్లు పరిశ్రమ పునర్నిర్మాణమునకు ప్రణాళికలు సిద్ధమగుచున్నవి. యుద్ధానంతరమున మిల్లులు చేతిమగ్గములమీద యిప్పటికంటె చేయిరెట్టు అధికంగా దాడిచేయనున్నవి ఆ దాడిని యెదుర్కొని చేనేతపరిశ్రమ బ్రతికివుండా లనుకుంటే యుద్ధానంతరమున చేనేతపరిశ్రమ యెలా వుండాలో ప్రభుత్వమువారు ప్రస్తుతపరిస్థితులను, రానున్న యిబ్బందులను జాగ్రత్తగా పరిశీలించి ఒక నివేదికను తయారుచేయవలెను. దేశములో చేనేతపరిశ్రమ యెలా వుందో తెలుసుకొనవలెనంటే ఒక సమగ్రమైన నివేదిక లేదు. 1939 వ సంవత్సరములో చేనేతపరిశ్రమ స్థితిగతులను విచారించుటకు నియమించబడిన "ఫ్యాక్ట్‌ఫైండింగ్ కమిటీ" వారు యెప్పుడో రెండుసంవత్సరాలక్రితము వారిని వేదికను ప్రభుత్వమువారికి సమర్పించియుండినను ఇంతవరకు ప్రభుత్వమువారు ప్రజలకు తెలుకపరచలేదు. ఆ కమిటీవారి సిఫారసులను, వాటిపై ప్రభుత్వమువారి నిర్ణయములను వెంటనే ప్రజల అభిప్రాయమునిమిత్తము ప్రకటించాలని కోరుచున్నాను."

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"విపలైన్ హెయిరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు యింతనెరసినా సరే, అమాంతంగా నల్లగా మారునిలాడువట్లు చేయును. ఇది 10 నిముషములకు పైన జార్జ్ వలనే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగుపోయడం మాని పెయ్యండి. నేటినుంచే విపలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,
283, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

చేనేత సహకార సంఘాలు

గుంటూరుజిల్లా ప్రతినిధుల సమావేశం

నిడుబ్రోలు, జూన్ 20: తెనాలి సెంట్రల్ బ్యాంకు భవనములో గుంటూరు జిల్లా చేనేత సహకారసంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. గుంటూరు జిల్లా సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. నాగరత్నము జేవరగారు, మద్రాసు రాష్ట్రీయ చేనేత సహకారసంఘం బిజినెస్ మేనేజరు శ్రీ డి. బాలసుందరము మొదలైనవారు హాజరైరి. చేనేత సహకార సంఘములకు కావలసిన నూలు సరఫరా సమస్యను గూర్చి చర్చించిరి. ఇండెంటు పద్ధతులమీద చేనేత సహకార సంఘములకు నూలు సరఫరాచేయుటకు రాష్ట్రీయ చేనేత సహకార సంఘమువారు త్వరలో చిత్తూరు వున్నారనియు, యికముందు చేనేత సహకార సంఘములకు క్రమముగా నూలు సరఫరా కాగలదనియు, రాష్ట్రీయ చేనేత సహకారసంఘం బిజినెస్ మేనేజరుగారు చెప్పిరి.

ఇండెంటు పద్ధతిమీద చేనేత సహకార సంఘాలకు నూలు సరఫరా కాబడేముందు, ప్రతి నూలుబేళుకు రు. 200/-లు అడ్వాన్సు చెల్లించవలసి వుంటుందనీ, అందుకు తగ్గట్టే యేమీ యిస్తవడదనీ చెప్పగా, ప్రతినిధులు ఆసమ్మతిని సూచించిరి. అందు మీదట అడ్వాన్సు మొత్తమును బేళుకు రు 100/-లకు తగ్గించుటకు నూ, అడ్వాన్సు మొత్తములకు వడ్డీ ఇచ్చుటకు తగి ఆలోచిస్తామనీ, గుంటూరు జిల్లా సహకారసంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు వాగ్దానము యిచ్చిరి.

మద్రాసు రాష్ట్రములోని చేనేత పారిశ్రామికుల ఆర్థికాభివృద్ధికై, కేంద్ర ప్రభుత్వమువారి ద్రవ్యసహాయముతో సాగింపబడుచున్న మద్రాసురాష్ట్రీయ చేనేత సహకారసంఘమువారు, యీక్లిష్ట పరిస్థితులలో, రాష్ట్రములో అచ్చటచ్చట మాత్రము స్థాపింపబడివున్న సహకార సంఘములకు మాత్రమే నూలు సరఫరా చేయుటతో సంతృప్తి పడుటము, చేనేత పారిశ్రామికులకు సంతృప్తిగా లేదనియు, రాష్ట్రములో వున్న కోట్లకొలదిప్రజలకు ఆహార వస్తువులను సరఫరా చేయుటకు జిల్లా కేంద్ర సహకార స్టోర్సు, సంఘాలు పూనుకొన్నట్లు, యీ రాష్ట్రీయ చేనేత సహకార సంఘము రాష్ట్రములోని చేనేత పారిశ్రామికు లందరికి నూలు సరఫరా చేయుటకు పూనుకొనవలె ననియు, అందుకు ప్రభుత్వమువారిని ఒత్తిడి చేయవలసిన బాధ్యత రాష్ట్రీయ చేనేత సహకార సంఘమువారి కున్నదనియు, యీ పంపకము సమస్యను యింకా సుళువుగా పరిష్కరించుటకు జిల్లా కేంద్ర నూలు సరఫరా సహకారసంఘములను స్థాపించవలెననియు, యీ జిల్లాలోని చేనేత పారిశ్రామిక లింతకు ముందే యిట్టి సంఘాన్ని స్థాపించవలసినదని అధికారులను కోరియున్నారనియు అధికారు లీవిషయములో సహాయపడినచో నేడు నూలు వ్యాపారములో సాగుతున్న దొంగమార్కెట్టు అరికట్టబడుటయే గాక, చేనేత పారిశ్రామికులకు నిర్ణీతపు ధరలకు నూలు లభించగలదనియూ, నిడుబ్రోలు చేనేత సహకార సంఘ ప్రతినిధియను, చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘ ప్రధాన కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు అధికారులకు విజ్ఞప్తిచేసిరి.

ఈవిషయాన్నిగూర్చి అధికారులు ఏ నిర్ణయానికీ వచ్చియుండలేదు. సమావేశమునకు హాజరైన ప్రతినిధు లందరు అసంతృప్తిని వెల్లడించిరి. ఈజిల్లా పారిశ్రామికులు పంపుకొన్న నూలు పంపకము ప్రణాళికను ప్రభుత్వము ఆదరిస్తారనే చేనేత పారిశ్రామికులలో యింకా ఆశ వున్నది.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 21:

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం పెద్దపెనగ ఆఫీసువెం 69-8-0: 70 12-0 పేరుపెనగ మూవె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగండి) 1 కి చెక్కురకం స్టాకులేదు. ఎక్సుపెల్లర్ పేల్స్‌టాక్సులో సహా 166/- పెంకాయమూవె 38 పౌనుగలదబ్బా 1 కి 18-2-9 కొబ్బరికాయలు (ఏలేసు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరజాలేకి 95-0-0. 105-0-0: అమదము (మిల్ కిలెవరి) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 50 పౌనుగండి 11 వ రకం 204-0 0

దక్కెర: కాన్పూరు 46 0-9. 49-2-9 బంగారు. వెండి: పవరను 1 కి (బ్లర్రరకం) 50-14-0 పెట్టాబంగారు తులం 70-12-0: ఏనువెండి తులము 100 కి (రెడి) 128 8-0) తుంవెండి 1 కి 1-5-0.

పేల్సటాక్సు, ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 20:

న్యూయార్కు ప్రత్తి: జూలై 21 55/21.55 ఆక్టోబరు 20.92/20.92: డిసెంబరు 20 63 20 63 జనవరి 20 59/20 59 మార్చి 20.39/20 39 మే 20- 7 20 17 మిడ్లింగ్ హోజరు 22.49

జూలై	(గరిష్టధర)	21.60
	(కనిష్టధర)	21.42

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం		21 50
నిన్న	,,	21.48
నేటి ముగింపు వెం		21.55
నిన్న	,,	21.52

బొంబయి ధరలు

బొంబయి, జూన్ 21:

జరిలా ప్రత్తి	నిన్నటి ముంద్రం	నేటిమధ్యాహ్నం
జూలై	405-8	405-0
పెప్టెంబరు	419-12	419-0
పెండి హోజరు	127-6	127-12
,,పెటిల్మెంటుబటువాడా	124-6	124-4
బంగారు హోజరు	73-1	73-2
,,పెటిల్మెంటుబటువాడా	72-15	73 0
పవరను	—	50-6

డబ్బుతో కొనదగిన
శ్రేష్ఠమైన సిగరెట్లు



పది సిగరెట్లు
నాలుగు అణాలు

మరియు స్థానికమైన లేక రాష్ట్రీయ పదమున్న పుస్తకాలతో అట్టపెట్టెలు అవసరముగా చేర్చబడును.

W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.
NC/15

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.